# లక్ష్మీనగర్ గ్రామం

## ఐక్యమత్యమే మహాబలం

# గ్రామ అభివృద్ధి మార్గదర్శిని

## (డెవలప్‌మెంట్ గైడ్)

పాపన్నపేట మండలం, మెదక్ జిల్లా -502125, తెలంగాణ.
www.ourlaxminagar.org

స్వగ్రామం మీద మమకారం ఉన్నవాళ్లు,

వ్యవసాయం మీద మక్కువ ఉన్న వాళ్లు

పల్లెటూర్లు అంటే ఇష్టపడే వాళ్ళు

సమాజ సేవను ఒక బాధ్యతగా గుర్తించేవారు

తమ జీవితానికొక సార్థకత కావాలనుకునే

ప్రతిఒక్కరు చదవాల్సిన పుస్తకం..

గ్రామ అభివృద్ధి మార్గ దర్శిని *(Village Development Guide)*


ఇది కచ్చితంగా మీ గ్రామ అభివృద్ధికి ఉపయోగపడుతుంది...

మీ

పెండ్యాల ప్రసాద్



ఈ పుస్తకంలో
లక్ష్మీనగర్ గ్రామప్రజలు
ఆదర్శగ్రామం దిశగా చేస్తున్న కార్యక్రమాలను
వివరించడం జరిగినది.



రచన:
పెండ్యాల ప్రసాద్

# ముందుమాట



దేశ ప్రగతికి గ్రామాలే పట్టుకొమ్మలు అన్నారు గాంధీజీ. దేశ జనాభా 125 కోట్లలో 80 కోట్ల మందికి పైగా గ్రామాల్లోనే నివసిస్తున్నారు. అన్నం పెట్టే రైతు జీవితం బాగున్నప్పుడే దేశప్రగతి పరుగులు తీస్తుంది. పుట్టిన ప్రతి వ్యక్తి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే తనని, తన కుంటుంబాన్ని బాగా చూసుకోగలుగుతాడు. ప్రతి మనిషి తన మరియు తన కుటుంబ అవసరాలతోపాటు సమాజంగురించి కూడ ఆలోచించినప్పుడే అతని జీవితానికి సార్ధకత కలుగుతుంది, చుట్టూ ఉన్న సమాజానికి కూడ మేలు కలుగుతుంది. ఈ ఆలోచనతో సాగిన ఈ నా ప్రయాణంలో భాగంగానే ఈ పుస్తకం మీ చేతిలో ఉంది.

భారతదేశంలో 6లక్షల గ్రామాలు ఉన్నాయి. అందులో ఒక గ్రామమే లక్ష్మీనగర్. ఈ గ్రామాన్ని ఆదర్శగ్రామముగా చేయు ప్రయత్నంలో మేము మొట్టమొదటిసారిగా ఊరిలో ఒక సొసైటి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పుస్తకంలో మేము చేపట్టిన ప్రాజెక్టు వివరములు, ఇప్పటికే పూర్తి చేసినవి, ఇంకా జరుగుచున్నవి, అలాగే రాబోయేకాలంలో జరగబోయేవాటిని గురించి వివరించడం జరిగింది. ఈ పుస్తకం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామ ప్రజలందరికీ - గ్రామ చరిత్ర, గ్రామములో జరిగిన, జరుగుతున్న, జరుగబోయే అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించి వారిలో మరింత చైతన్యం కలిగించడమే.

నా ఈ ఆలోచనకి సహకరించిన సర్పంచ్ చావా బాపారావుగారికి, బి. ఏడుకొండలు గారికి, వెబ్‌సైట్ నిర్మాణంలో సహకరించిన యం. సంతోష్ మరియు పి.వంశీకి, ఎప్పుడూ ఊరు గురించి ఆలోచించే కోట వాసు కి, నన్ను మొదటినుంచి ప్రోత్సహిస్తున్న పెద్దలు కె.యం ప్రభావతి దేవి గారికి, కె. గోపాలక్రిష్ణ గారికి, కె. సాంబశివరావు గారికి, సర్వేకి పేర్లు రాయటానికి సహకరించిన పిన్నక ప్రసాద్‌గారికి, గ్రామ సర్వేలో పాల్గొన్న యువతకి; వై. నాగనరేందర్, యం. గోపి, పి. కార్తీక్, జి.కార్తీక్, సిహెచ్. అశోక్, వై. తేజ, వై. అశ్రిత, కె. జ్యోతి ప్రకాశ్, సి. సంజీవులుకి, ధన సహాయం చేసిన దాతలందరికి, ఊరి చరిత్ర వ్రాయడానికి సహకరించిన ఊరిపెద్దలందరికి, ఊరిలో ఉన్న పలు కమిటి మెంబర్స్ అందరికి, ఈ ప్రాజెక్టులు చేపట్టిన కాలంలో విచ్చేసిన అతిథులకు ఆతిథ్యం ఇస్తున్న కొమ్మాలపాటి నరసింహారావు, అంజమ్మ దంపతులకు, నాకు అండగా ఉన్న నా కుటుంబానికి మరియు గ్రామ ప్రజలందరికి పేరు పేరునా నా కృతజ్ఞతలు. ఎవరి పేరునైనా నేను మరచినా, పుస్తకంలో ఏదయినా పొరపాటు అయినా మన్నించ వలసినదిగా కోరుచున్నాను.

మా ఈప్రయత్నాలన్నింటిలోను ప్రభుత్వం వారి సహకారం తప్పక ఉంటుందని ఆశిస్తున్నాము. ఈ పుస్తకం మన గ్రామ ప్రజలకే కాక ప్రతి గ్రామంలోను ఒక స్పూర్తిని నింపి అభివృద్ధి వైపు అడుగులు వేసేలా చేస్తుందన్న నమ్మకంతో.....

**కృతజ్ఞలతో**
**మీ అభిమాన పాత్రుడు**
**పెండ్యాల ప్రసాద్**

# లక్ష్మీనగర్ గ్రామ చరిత్ర

లక్ష్మీనగర్ చరిత్రను ముఖ్యంగా 6 భాగాలుగా విభజించవచ్చు. అవి...

**1. బీడుభూముల్ని సాగుభూమిగా మార్చిన మొదటితరం కుటుంబ వివరాలు**

నైజాం సంస్థానంలో మెదక్ జిల్లా అంధోలు తాలూకాలోని అనంతకొత్తపల్లి శివారు ప్రాంతంలో దట్టమైన అడవి ప్రాంతంగా ఉన్న ప్రదేశం ఇప్పటి లక్ష్మీనగర్ గ్రామం. రజాకారు ఉద్యమం తరువాత సుమారు 1948 – 1950 ప్రాంతంలో గుంటూరు, ఒంగోలు, తెనాలి ప్రాంతానికి చెందిన 14 కుటుంబాలవారు ఈ అడవి ప్రాంతంలో పూరిగుడిసెలు వేసుకొని నివాసం ఉంటూ, భీడుభూములు కొనుక్కొని వరిపంట పండించుకుంటూ జీవనం సాగిస్తూ వుండేవారు.

అలా 1948 వ సంవత్సరము లక్ష్మీనగర్ వచ్చిన వారి కుటుంబాల పేర్లు– పుల్లెల పురుషోత్తం, కొమ్మాలపాటి అంజయ్య, పిన్నక సాంబయ్య, పిన్నంటి పరంధామయ్య, పుల్లెల రంగయ్య, కొమ్మాలపాటి వెంకటేశ్వర్లు, ఏలూరి రాఘవయ్య, జరుగులు సుబ్బయ్య, పుల్లెల నాగభూషణం, రుషికేశ్వరరావు, పరవస్తు రంగయ్య, గొర్రె రాఘవులు, దస్తగిరి, సోంపల్లి వెంకయ్య – ఈ 14 కుటుంబాల వాళ్ళు 1948 వ సంవత్సరములో అనంత కొత్తపల్లి గ్రామముకు వచ్చి రాఘవాచారి గారి వద్ద అగ్రహారంలోని 100 ఎకరముల భూమి కొనుగోలు చేసి పూరిగుడిసెలు వేసుకొని నివాసము ఉండెడివారు.

మొదట్లో లక్ష్మీనగర్ గ్రామము కొత్తపల్లి పంచాయితీ క్రింద ఉండెను. ఆ పంచాయితీ సభ్యుడుగా కొమ్మాలపాటి అంజయ్య గారు పనిచేశారు. గ్రామానికి చెందిన ప్రతీ పని విషయంలోను అంజయ్యగారు ముందుండి నడిపించేవారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకటాచారి గారు లక్ష్మీనగర్ గ్రామమునకు కొంతభూమిని ఇండ్ల కొరకు, కొంతభూమిని స్మశానమునకు దానముగా ఇచ్చినారు.

కంఠమనేని రత్తయ్య మరియు లక్ష్మీనర్సమ్మగార్ల నాలుగవ కుమారుడైన భవానీశంకరప్రసాద్ గారు 1949 సంవత్సరములో జోగిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ ఉద్యోగరీత్యా ఏడుపాయల దుర్గాభవాని గుడి దగ్గర డ్యూటీపై వచ్చి ఈ ప్రదేశమును చూసి, నచ్చి వారు గూడా ఈ గ్రామంలో ఇల్లు కట్టుకొన్నారు. వారు తమ కుటుంబసభ్యులైన రత్తయ్యగారు, హనుమంతరావు గారు, మండవ శేషయ్యగారు మరియు ఇతర కుటుంబసభ్యులతో కలిసి శ్రీమతి రహీమున్నీసా బేగం, నాజర్ ఆలీ మరియు ఇతర స్థానికుల నుండి 700 ఎకరాల భూమిని కొనుగోలు చేసినారు. వీరందరూ కలిసి తమ ధన, జన, అధికారముల పరపతితో బీడుభూములను సాగుభూములుగా మార్చడంలో ప్రధానపాత్ర పోషించారు. ఈ గ్రామానికి భవానీశంకరప్రసాద్‌గారి తల్లిగారైన లక్ష్మీనరసమ్మగారి పేరుమీద 'లక్ష్మీనగర్' అని నామకరణం చేయడం జరిగింది. 1950 సంవత్సరములో వాళ్ళు కట్టుకొన్న ఇల్లు అగ్నిప్రమాదంలో కాలి పోయినది. వారు అక్కడ నుండి వెళ్ళి జాగీర్‌దారు వద్ద వారు కొన్న భూమిలోవున్న పాత బంగళావద్ద ఇండ్లు కట్టుకొని నివాసము చేయుచు ఆగ్రామమునకు కూడా లక్ష్మీనగర్ అని పేరు పెట్టినారు. దానినే మనం నేడు లక్ష్మీనగర్ 'బి' గా పిలుచుకుంటున్నాము. అలా జంటగ్రామాలైన లక్ష్మీనగర్ 'ఎ', 'బి' లు ఏర్పడడం జరిగినది. ఊరి అభివృద్ధిలో కంఠమనేని భవానీశంకర ప్రసాద్ గారు మరియు ఇతర కంఠమనేని కుటుంబసభ్యుల కృషి మరువరానిది.

మొదటితరం చేసిన కృషి ఫలితంగా తరువాత కాలంలో చాలామంది ఈ గ్రామానికి వచ్చి స్థిరపడడం జరిగినది. రెండవతరం పెద్దలైన కొమ్మాలపాటి వెంకటేశ్వర్లు గారు, కన్నేగంటి నాగేశ్వరరావు గారు ఊరిలో ఏ సమస్య వచ్చినా ఇతర పెద్దల సహాయంతో స్నేహపూరితమైన వాతావరణంలో సామరస్యంగా పరిష్కరించుటకు కృషి చేసెడివారు. మంజీరా నది కాలువల నీళ్ళు వృథా కాకుండా మొదటి తరం కుటుంబాలు ఆ బీడుభూమిని వ్యవసాయయోగ్యంగా మార్చడానికై పడ్డ శ్రమ అనిర్వచనీయమైనది. అది చూసి పరిసర గ్రామాల రైతులు వారిని అనుసరించి తమ వ్యవసాయ పద్ధతులను మార్చుకొని పాతరకాల పంటలు వదిలి నూతన వంగడాలతో అధిక దిగుబడులు సాధించడం జరిగింది.

## 2. పాఠశాల, విద్యుత్తు, బస్సు, పోస్టాఫీసు సేవలు ఆరంభమైన వివరాలు

జిల్లా మరియు రాష్ట్ర స్థాయి అధికార యంత్రాంగంతో ఉన్న పరిచయాలు మరియు పరపతితో కంఠమనేని కుటుంబసభ్యులు 1955లో హైదరాబాదు నుండి సంగారెడ్డి, జోగిపేట మీదుగా ఎల్లాపూర్ వరకు బస్సు సౌకర్యాన్ని రాబట్టగలిగారు. 1960 ప్రాంతంలో బొడ్మట్ పల్లి నుండి మెదక్‌ను కలుపుతూ రోడ్డు వేయబడి మంజీర నదిపై వంతెన నిర్మాణం జరిగినది. ఆ తరువాత 1963 ప్రాంతంలో మెదక్ నుంచి బొడ్మట్ పల్లి వరకు ఈ గ్రామం మీదుగా బస్సు సౌకర్యం ఏర్పడింది.

1961 ప్రాంతంలో ఈ గ్రామానికి విద్యుత్ సదుపాయం ఏర్పడింది. ఈ గ్రామాన్ని విద్యుదీకరించడంలో మండవ శేషయ్య గారి పాత్ర స్మరించదగ్గది.

కన్నేగంటి నాగేశ్వరరావు మరియు కొమ్మాలపాటి వెంకటేశ్వరరావు గారి 'విద్యా కమిటీ' ఆధ్వర్యంలో ఈ ఊరిలో ప్రాథమిక పాఠశాలను నిర్వహించేవారు. ఈ పాఠశాలలో మొట్టమొదటి అధ్యాపకులుగా పనిచేసిన ఎల్లాపూర్ వాస్తవ్యులైన శ్రీ వి. లక్ష్మయ్య గారు ఇంటింటికి వెళ్ళి, తల్లిదండ్రులను ఒప్పించి, పిల్లలను పాఠశాలలో చేర్పించేలా కృషిచేశారు. కేవలం మొదటి తరగతితో ప్రారంభమైన ఈ పాఠశాలలో, మొదటి తరగతి పూర్తి చేసిన విద్యార్థులు తరువాత విద్యాసంవత్సరం మొదటి మూడునెలలపాటు ఈ ఊరికి మూడు మైళ్ళ దూరంలో ఉన్న పొడ్చన్‌పల్లి పాఠశాలకు వెళ్ళి చదువవలసి వచ్చేది. నాలుగవ నెలనుంచి మాత్రం తిరిగి ఇక్కడి పాఠశాలలో చదువును కొనసాగించేవారు. అలా సంవత్సరానికి ఒక తరగతి చొప్పున జోడించబడుతూ వచ్చింది. ఈ గ్రామంలో 1983 లో రాష్ట్ర మంత్రి ఐన కె.రాంచంద్రరావు గారి సహాయంతో ఇక్కడి ప్రాథమిక పాఠశాలని ఉన్నత ప్రాథమిక పాఠశాలగా చేయుటకు కృషి చేసినారు.

భవానీశంకర ప్రసాద్ గారి రెండవ అన్నగారైన కె.హనుమంతరావుగారు 1962 ప్రాంతంలో ఈ గ్రామానికి పోస్టాఫీసు తీసుకువచ్చారు.

## 3. రామాలయం, సాయిబాబా, పోచమ్మ ఆలయనిర్మాణ వివరాలు

లక్ష్మీనగర్ గ్రామములో 1963లో రామమందిరం నిర్మాణానికి కన్నేగంటి వెంకటరత్నం గారు, కన్నేగంటి నాగేశ్వరరావు గారు, కొమ్మాలపాటి అంజయ్య గారు,  కృషిచేశారు. గుడిలో విగ్రహప్రతిష్ఠ కొరకు గ్రామములో చందాలు వేసి, కమిటీ సభ్యులైన పి.వెంకటేశ్వర్లు గారు, కొమ్మాలపాటి నరసింహారావు గారు కృషి చేసినారు. రామాలయంలో షటర్లు, పొలంలో బోరు మోటారు కె.ఉమామహేశ్వరావు గారి ఆధ్వర్యంలో నిర్మాణము జరిగినది. 2014లో గుడి ముందు మండపము, భజనప్రాంగణము, పాలరాతి గచ్చు కొరకు గ్రామస్థులవద్ద చందాలు ప్రోగు చేసి ప్రస్తుత సభ్యులైన కె. నరసింహారావు గారు, బి.ఏడుకొండలు గారు కృషి చేసినారు. కె. నరసింహారావు, జి. సుబ్బులు మరియు ఇతర 'స్వాధ్యాయ' బృందం ఆధ్వర్యంలో ఈ గుడిలో నిత్యం భజన మరియు ఇతర కార్యక్రమాలు జరుగును. ఊరికి కోలాటం మాస్టారైన పిచ్చయ్యగారిని పరిచయం చేసిన వ్యక్తి కె.నరసింహారావు గారు. ఏప్రిల్ 13, 2012 నుంచి పిచ్చయ్య మాస్టారుగారి శిక్షణలో ఊరిలోని మహిళలు, పురుషులు కోలాటం నేర్చుకోవడం జరిగినది. కోలాటం నేర్చుకున్న మహిళలందరూ కలిసి 'శ్రీలక్ష్మీ మహిళా కోలాట భజన బృందము'ను స్థాపించినారు. ఈ సంఘము కె.సుబ్బమ్మ మరియు బి.అనురాధ ఆధ్వర్యంలో శ్రీశైలం, భద్రాచలం, బెజవాడ కనకదుర్గమ్మ, ఏడుపాయల దుర్గాభవాని, బికనూరు మల్లికార్జునస్వామి ఆలయాలలో కోలాటం ఆడడం జరిగినది.

1994 ఫిబ్రవరి 24న లక్ష్మీనగర్ గ్రామములో షిరిడీ సాయిబాబా గుడి స్థాపించబడినది. ఈ గుడిని కంఠంనేని భవానీ శంకర్ ప్రసాద్ గారి కుమారుడైన కంఠంనేని గోపిగారి స్వంతభూమిలో వారే స్వంతంగా నిర్మించినారు. గ్రామప్రజలు ఈ ఆలయంలో కూడ సాయిబాబా దర్శించుకుని పూజలు చేస్తూ ఉంటారు.

2012 ఆగస్టు 12 న లక్ష్మీనగర్ గ్రామములో అందరూ చందాలు వేసుకొని ఒక పోచమ్మ గుడిని కూడ నిర్మించినారు. ఆ గుడిని నిర్మించుటకు పిన్నక బాస్కరరావు గారు కొంత స్థలమును దానముగా ఇచ్చినారు.

## 4. గ్రామపంచాయితీ ఆవిర్భావం మరియు కార్యాలయనిర్మాణ వివరాలు

కొమ్మాల పాటి అంజయ్య,రావూరి పెదరాములు, వీరమాచినేని సుబ్బారావు, పిన్నక వెంకటేశ్వరులు, నల్లూరి రామమోహనరావు గార్లు కొత్తపల్లి గ్రామ పంచాయతిలో లక్ష్మీనగర్ గ్రామ మెంబర్స్‌గా పనిచేసినారు.

1995 లో ఈ గ్రామం పంచాయతీగా చేయడం జరిగినది. లక్ష్మీనగర్ గ్రామ పంచాయితీగా ఏర్పాటు కావడానికి పిన్నక వెంకటేశ్వరులు కృషిచేశారు. పంచాయితీ ఆఫీసు కొరకు గ్రామప్రజలు చందాలు ప్రోగుచేసి, స్థలం ఖరీదు చేశారు. పంచాయితీ బిల్డింగు నిర్మాణములో ప్రధానపాత్ర పోషించినవారు నల్లూరి రామమోహన రావు గారు, పిన్నక రాధాక్రిష్ణ గారు, కొమ్మాలపాటి దుర్గయ్యగారు.

మొదటిగా ఆర్. రాజ్యలక్ష్మి గారు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైనారు, తరువాత రెండవ సర్పంచ్‌గా పి. సంగమేశ్వరులు గారు, మూడవ సర్పంచ్‌గా కె.వెంకటేశ్వరులు గారు ఎన్నికైనారు. నాలుగవ మరియు ప్రస్తుత సర్పంచ్‌గా బాపారావు గారు ఎన్నికైనారు. ప్రస్తుత సర్పంచ్ అయిన చావా బాపారావుగారు మిగిలి ఉన్న మట్టి రోడ్లను కూడా సి.సి.రోడ్లు వేయుటకు కృషి చేస్తున్నారు. వీరి ఆధ్వర్యంలో గ్రామములోని ప్రతి వీధిలో మంచి కాంతినిచ్చే వీధిదీపాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఊరిలో అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛనులు ఇప్పించుటకు వారు ఎంతో కృషి చేసినారు. డ్రైనేజి పూడికను తరచుగా శుభ్రం చేయించడంలోను, ఊరిని పరిశుభ్రంగా ఉంచడంలోను, పంచాయితీ కార్యాలయ నిర్వహణలోను ఆయన ప్రయత్నం కొనియాడదగినది. వీరు చేస్తున్న కార్యక్రమాలు చూసి ఇటీవల అనగా ఏప్రిల్ 2015లో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికకావడం కూడ ఊరికి గర్వకారణం.

## 5. మహిళామండలి స్థాపన వివరాలు

లక్ష్మీనగర్‌లో శ్రీలక్ష్మి మహిళా మండలి సొసైటీ 1976 లో ఏర్పాటు చేయడం జరిగినది. దానికి అధ్యక్షురాలుగా కె. సుబ్బమ్మగారు పనిచేసినారు. అయితే కొన్ని అనుకోని కారణాలవల్ల మహిళామండలి కార్యకలాపాలు ముందుకు సాగలేదు. ప్రస్తుత మెదక్ శాసనసభ్యురాలు మరియు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఉపాధ్యక్షురాలైన శ్రీమతి ఎమ్.పద్మా దేవేందర్ రెడ్డి గారు మహిళామండలి భవనాన్ని లక్ష్మీనగర్‌కు మంజూరు చేయడం జరిగింది. ఈ భవనం నిర్మించబడితే మహిళామండలి కార్యకాలాపాల పునరుద్ధరణకు మరల మార్గం సుగమమౌతుంది.

## 6. లక్ష్మీనగర్ సంక్షేమ సంఘం ఆవిర్భావ వివరాలు

ప్రజలని భాగస్వాములను చేస్తూ అభివృద్ధి మరింతగా సాధించవచ్చు అని కొమ్మాలపాటి నరసింహారావు గారి చిన్న అల్లుడు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయిన పెండ్యాల ప్రసాద్‌గారు చేసిన ఆలోచనతో, ప్రజల సహాకారంతో 2014లో "లక్ష్మీనగర్ వెల్ఫేర్ సొసైటి" ఏర్పాటు చేయటం జరిగినది. పలుగ్రామాల మాదిరిగానే బేధాభిప్రాయాలు, విభిన్న ఆలోచనలు ఉన్నటువంటి లక్ష్మీనగర్ గ్రామాన్ని ఆరోగ్యకరమైన, అభివృద్ధికరమైన గ్రామంగా మార్చటానికి పెండ్యాల ప్రసాద్ గారు తరచుగా గ్రామంలో సమావేశాలు నిర్వహించి, వారికి తన ఆలోచనమీద అవగాహన కల్పించి గ్రామంలో ప్రజల సహాకారంతో పలు కార్యక్రమాలకి శ్రీకారం చుట్టడం జరిగింది. అందులో భాగంగానే త్రాగునీటి ప్లాంట్, మంజీర మిల్క్ సొసైటి, ప్లాస్టిక్ నిర్మూలన, సోలార్ వీధిలైట్లు, మద్యం అమ్మకం నిషేధం వంటి కార్యక్రమాలు ప్రారంభించటం జరిగినది. పెండ్యాల ప్రసాదుగారు తీసుకున్న చొరవ, సంప్రదింపుల వల్ల గ్రామానికి సంబంధించిన అర ఎకరం భూమి ఒక కొలిక్కి వచ్చి 2014 జనవరి నాలుగవ వారంలో సదరు సంబంధిత వ్యక్తుల ద్వారా గ్రామపంచాయితీ పేరు మీద అర ఎకరం భూమి రిజిస్ట్రేషన్ కావడం జరిగినది. ఆ భూమిలోనే గ్రామానికి కమ్యూనిటీహాలు నిర్మించుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి. మెదక్ జిల్లాలో మొట్టమొదటి సారిగా వెబ్‌సైట్ **www.ourlaxminagar.org** ఉన్న గ్రామం కూడా లక్ష్మీనగర్ గ్రామమే.

సర్వేజనాః సుఖినో భవంతు

# లక్ష్మీనగర్ పీపుల్స్ మేనిఫెస్టో

లక్ష్మీనగర్ గ్రామం, పాపన్నపేట మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ.



www.ourlaxminagar.org

– పెండ్యాల ప్రసాద్

ప్రతి గ్రామస్థుడు
ఈ పుస్తకం కొరకు
ఒక 10 నిమిషాలు
కేటాయించి దీనిని
క్షుణ్ణంగా చదివి, తమ
అభిప్రాయాలను నింపి,
ఊరు శ్రేయస్సు కొరకు
ఆలోచించవలసిం
దిగామనవి.

# లక్ష్మీనగర్ గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి చేయాల్సిన ముఖ్యమైన పనులు

## 1. ప్రగతి నివేదిక మరియు గ్రామ జన్మదిన వేడుకలు

ప్రతి సంక్రాంతికి రెండు రోజుల పాటు గ్రామ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలి. ఇదే సమయంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన నివేదికను సర్పంచ్, ఇతర సొసైటీలు ప్రజలకు తెలియజేయాల్సి ఉంటుంది.




1. గ్రామాభివృద్ధి కోసం ఏం చేశారు?
2. ఎదుర్కొన్న సవాళ్లు
3. పూర్తయిన పనులు
4. పురోగతిలో ఉన్న పనులు
5. ప్రారంభించాల్సిన పనులు
6. ఖర్చు వివరాలు.



ప్రజలు, వార్డు సభ్యులు, నమోదు చేసుకున్న సొసైటీ సభ్యులు ఈ సమావేశానికి కచ్చితంగా హాజరయ్యేలా చూడాలి. ఏవైనా సమస్యలు, ఆరోపణలు వచ్చినట్లయితే వాటిని సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలి. సరైన పరిష్కారం లభించే వరకు వీలైనన్ని ఎక్కువసార్లు సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది.

వాదించుకోవడం కంటే చర్చించడం ముఖ్యమైనది అని తెలుసుకోవాలి.

ఎందుకంటే వాదన ద్వారా ఎవరు కరెక్ట్ అన్నది తెలుస్తుంది.. అదే చర్చల ద్వారా ఏది సరైనదో తెలుస్తుంది. మనం ఎప్పుడైనా సమస్య పరిష్కారానికి ప్రయత్నించాలి తప్ప వ్యక్తుల గురించి కాదు.



# 2. లక్ష్మీనగర్ ప్రగతి భవన్

లక్ష్మీనగర్ ప్రగతి సెంటర్‌లో ఇంకా పూర్తి కావాల్సిన పనులు

1. లక్ష్మీనగర్ ప్రగతి భవన్‌లో ముందు గోడలు నిర్మించాలి. ఆ తర్వాత వాటికి ప్లాస్టరింగ్, పెయింటింగ్ పనులు చేయాలి.
2. ఫ్లోరింగ్ పనులు
3. స్టేజ్ నిర్మాణం, వరుడు, వధువులకు సంబంధించిన గదుల నిర్మాణం
4. విద్యుత్తు కనెక్షన్
5. టాయిలెట్ల నిర్మాణం : మూడు మహిళల, మూడు పురుషుల మరుగుదొడ్లను నిర్మించాలి
6. నీటి ట్యాంకు
7. పార్క్‌లో ఉన్న మొక్కల కోసం డ్రిప్ ఇరిగేషన్ పనులు

## గ్రామంలో కింది వాటి కోసం సరైన వేదిక లేదు:

★ గ్రామ సభ నిర్వహించడానికి..

★ సేంద్రీయ వ్యవసాయం, స్వయం ఉపాధి కోర్సులు, యోగా తరగతుల్లాంటి వాటి కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడానికి ఓ వేదిక కావాలి.

★ యువత కోసం ప్రత్యేకంగా క్రీడా కేంద్రం

★ ప్రతి ఒక్కరి కోసం యోగా/ఆరోగ్య కేంద్రం

★ డ్వాక్రా సమావేశాలు (21) నిర్వహించడానికి ఓ వేదిక కావాలి

★ పశువైద్యశాల లేదు

★ మహిళా మండలి భవనం లేదు

★ ఫంక్షన్ హాల్ లేదు

★ అతిథుల కోసం అతిథి గృహం లేదు

★ పండుగల సందర్భంగా క్రీడలు నిర్వహించే వసతి

★ రక్తదానం, వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ఓ ప్రాంగణం

★ ప్రజలకు పర్యావరణం, పరిశుభ్రత, వ్యక్తిగత వృద్ధిపై అవగాహన కల్పించడం, వీటికి సంబంధించిన డాక్యుమెంట్స్, వీడియోలు చూపించడానికి ఓ హాలు అవసరం.

## పరిష్కారం:

పైన పేర్కొన్న అన్ని సమస్యలకు ఒకటే పరిష్కారం. అది లక్ష్మీనగర్‌లోని ఓ ప్రాంతంలో కమ్యూనిటీ హాలు నిర్మించడం. ప్రజల్లో ఓ సానుకూల మార్పును తీసుకొచ్చి వాళ్ల ఆలోచనా విధానాన్ని మార్చడం కోసం అందరినీ ఒకే చోటికి తీసుకొచ్చి అవగాహన కల్పించడం అన్నది చాలా ముఖ్యం.

## కలిగే లాభాలు:

ఈ ఉమ్మడి వేదిక ద్వారా గ్రామ ప్రజల సామాజిక, ఆర్థిక, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, వినోద పరమైన రంగాల్లో సానుకూల వృద్ధి సాధించే వీలు కలుగుతుంది.






# 3. అవగాహన సదస్సులు

గ్రామంలోని మొత్తం 750 బోరు బావుల్లో 500 వరకు పూర్తిగా ఎండిపోయాయి. వీటిపై గ్రామంలోని ఆ శాఖ నిపుణులచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రతి మూడు నెలలకు ఓసారి లక్ష్మీనగర్ ప్రగతి భవన్‌లో వివిధ శాఖల అవగాహన సదస్సులు నిర్వహించాలి.

★ ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి వాటిని సమర్థంగా సంరక్షించే విధానాలు చేపట్టాలి.

★ నీటి నిర్వహణ నిపుణుల సాయంతో ఎండిపోయిన బోరు బావులకు మళ్లీ జీవం పోయాలి.

★ గ్రామాభివృద్ధి కోసం ఇటు రాష్ట్ర, అటు కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో రకాల పథకాలు చేపడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయుల్లో గ్రామస్థులకు ఈ పథకాలు చేరవేయడానికి వివిధ వ్యవస్థలు పని చేస్తున్నాయి.

**జిల్లా స్థాయిలో కలెక్టర్ కింద ఏకంగా 54 శాఖలు ఉంటాయి. ఇందులో 29 వరకు శాఖలు కేవలం గ్రామాభివృద్ధి కోసమే పని చేస్తాయి. అందులో కొన్నింటిని ఇక్కడ ఇవ్వడం జరిగింది**

★ పంచాయతీ రాజ్ శాఖ

★ పశు సంవర్ధక శాఖ

★ డెయిరీ శాఖ

★ జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం: గ్రామీణాభివృద్ధి శాఖ

★ వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు: వ్యవసాయ శాఖ

★ భూములకు సంబంధించిన అన్ని రెవెన్యూ రికార్డులను నిర్వహించే శాఖ: రెవెన్యూ శాఖ

★ గ్రామాల్లో కాలువలు, డ్యామ్‌లు, చెరువుల్లాంటి నీటి వనరుల అభివృద్ధి కోసం పని చేసే శాఖ: నీటి నిర్వహణ శాఖ

★ అంగన్వాడీలు సహా సమగ్ర శిశు అభివృద్ధి పథకం

★ ఆరోగ్య కార్యక్రమాలు అంటే ఎన్‌ఆర్‌హెచ్‌ఎం, పల్స్ పోలియో కార్యక్రమాలు

★ విద్యకు సంబంధించిన రైట్ టు ఎడ్యుకేషన్, హాస్టళ్ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకంలాంటివి చూసుకునే శాఖ

★ భూమి సేకరణ మరియు భూ కేటాయింపులు

★ ఆహార ధాన్యాల సేకరణ

★ ప్రజా పంపిణీ వ్యవస్థ.. పెట్రోల్, కిరోసిన్, ఎల్పీజీలాంటి వాటి సరఫరా

★ సహకార సంఘాలు

★ మార్కెటింగ్ సంఘాలు

★ గ్రామాల్లో తాగు నీరు సరఫరా, పంపిణీ చూసుకునే పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్

★ పీడబ్ల్యూడీ, పీఐయూ

★ రైతులకు రుణాలు అందించే అతి ముఖ్యమైన బ్యాంకింగ్ వ్యవస్థ

★ అటవీ అంశాలు అంటే అటవీ హక్కుల చట్టం, అటవీ భూముల సెటిల్మెంట్, లీజులకు సంబంధించిన వ్యవహారాలు

★ విద్యుత్ సరఫరా

★ సామాజిక న్యాయానికి సంబంధించిన పథకాలు.. శారీరక, మానసిక వికలాంగులకు సంబంధించిన కార్యక్రమాలు

★ ఎక్సైజ్

★ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్






## 4. పొలం నుంచి ఇంటి వరకు...ప్రకృతి వ్యవసాయం

పొలంలో పంట నూర్పిళ్ల తర్వాత వాటిని శుద్ధి చేయడం, సేకరణ కేంద్రాలు (గోడౌన్స్).. పంపిణీ కేంద్రం.. రిటెయిల్ స్టోర్.. వినియోగదారుడి ఇల్లు ఇది సాధారణంగా జరుగుతుంది, కాని గ్రామంలోని మొత్తం 700-800 ఎకరాల్లో మోధటి ప్రయత్నంగా కనీసం 100 లేధ 200 ఎకరాలలో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతోపాటు నేరుగా వినియోగదారులు లేదా సేంద్రీయ పంటల విక్రయ కేంద్రాలతో అనుసంధానిస్తే రైతులకు గిట్టుబాటు ధరను కల్పించడం సులువు అవుతుంది.







## 5. పంట కోత యంత్రాల హబ్

గ్రామాలు రెండు విధాలుగా అభివృద్ధిని సాధించవచ్చు. సహకార కేంద్రాల ద్వారా సాధించే గ్రామీణాభివృద్ధి.. దీనికి నిదర్శనం ములకనూరు డెయిరీ. (http://mulukanoordairy.com)

రెండోది కమ్యూనిటీ ఆధారిత గ్రామీణాభివృద్ధి.. దీనికి నిదర్శనం గంగదేవిపల్లి గ్రామం. (http://www.gangadevipally.org)

పై రెండు గ్రామాలు, సొసైటీల నుంచి ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. వీటిని పరిశీలించడం ద్వారా అత్యాధునిక పంట కోత యంత్రాల హబ్‌ను ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేయవచ్చు. ఎందుకంటే అత్యాధునిక పంట కోత యంత్రాల వాడకంలో లక్ష్మీనగర్‌కు మంచి పేరుంది.

ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన లక్ష్మీనగరే మా ఆకాంక్ష.. మా లక్ష్యం.





# ప్రజా సేవకుడు/రాలు - ప్రజల మధ్య ఒప్పంద పత్రం




తెలంగాణ तेलंगाना TELANGANA LZ 589234

**నిజాయితీ, నిబద్ధత, చిత్తశుద్ధి, క్రమశిక్షణ, ఆత్మపరిశీలన, ఆత్మసాక్షి, పారదర్శకత, కార్యదీక్షత, నైతిక విలువలు... ఈ పదాలకి కనీస అర్థం తెలిసిన వ్యక్తి కి ఓటేయండి. ఎవరు పనిమంతుడో, ఎవరు సేవకుడో, ఎవరు సేవికులో... అర్థం చేసుకుని ఓటు వేయండి. ఎటువంటి ప్రలోభాలకి, ఆకర్షణకి లోబడకుండా...**

1. సర్పంచ్ ప్రతిరోజు కనీసం రెండు గంటలు పంచాయితీ ఆఫీస్ లో ప్రజలకు అందుబాటులో ఉండాలి.
2. వార్డు మెంబర్స్ తో ప్రతి 3 నెల ఒకసారైనా మీటింగ్ నిర్వహించాలి.
3. గవర్నమెంట్ పథకాలు కరెక్టుగా అమలుపరచాలి, "గ్రామ జ్యోతి" విశిష్టతను ప్రజలకు సంపూర్ణంగా తెలియజేయాలి.
4. ప్రతి నెలా మొదటి ఆదివారం నాడు స్వచ్ఛ లక్ష్మీనగర్ ఊరిలో చేపట్టి పరిశుభ్రత పరిపూర్ణంగా అమలుపరచాలి.
5. మోరీలు నిష్పక్షపాతంగా నిర్మించాలి వాటి నిర్వహణ బాధ్యతయుతంగా చేయాలి.
6. నీటి పన్ను, ఇంటి పన్ను కరెక్టుగా వసూలు చేయగలగాలి.
7. అక్రమంగా రోడ్డు మీదకు వచ్చిన కట్టడాల మీద గవర్నమెంట్ పరంగా చర్యలు తీసుకోవాలి. పర్మిషన్ విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించి, ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఆలోచించాలి.
8. గ్రామంలో ఏర్పడ్డ వివిధ కమిటీల మధ్య సమన్వయం కోసం కృషి చేయాలి.
9. హరితహారం సరైన రీతిలో అమలు చేయాలి.
10. ప్రగతి సెంటర్లో ఉన్న పచ్చదనాన్ని ఎప్పుడు కాపాడాలి అందులో మిగిలిన పనులను గవర్నమెంట్ పథకాలైన అర్బన్-30%, 70%, లేధ ఇతర స్కీమ్ ద్వారా ప్రజలను సంఘటితం చేస్తూ పూర్తి చేయాలి, దాని నిర్వహణ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలి.
11. వ్యక్తిగత ప్రగల్భాలు, డాంభీకాలకు తిలోదకాలిచ్చి స్వచ్ఛమైన మనసుతో ఊరి అభివృద్ధి కోసం మనస్ఫూర్తిగా పని చేయాలి.
12. పౌరుషానికో, ఊరిలో తమ ఉనికి చాటుకోడానికో, పంతానికో కాకుండా ఊరి అభివృద్ధి కోసం ఎప్పుడూ ఎల్లవేళలా కాంక్షించాలి.
13. వర్గవిభేదాలకు చరమగీతం పాడి, అందరినీ కలుపుకుపోవాలి. ఊరి శ్రేయస్సు కోసమే కట్టుబడి ఉండాలి. ఊరిలో శాంతియుత మరియు స్నేహపూర్వకమైన వాతావరణంకోసం ప్రయత్నించాలి.

14. మన ఊరు నలుగురికి ఆదర్శవంతంగా నిలిచేటట్లు చేయాలి. అభివృద్ధికరమైన, ఆరోగ్యకరమైన గ్రామమే లక్ష్యంగా పని చేయాలి.

15. పాలకేంద్రంనకు గౌరవ సలహాదారుడిగా ఉంటూ దాని అభివృద్ధివైపు ఆలోచన చేయాలి. దానిని మూతపడకుండా కాపాడుకోవడానికి తమవంతు కృషి చేయాలి.

16. గ్రామంలో ఏర్పడ్డ రైతు సంఘం అభివృద్ధికి తీవ్రమైన కృషి చేయాలి. దాని అవసరాన్ని సర్పంచ్, నాబార్డ్/ NIRD సంస్థల ద్వారా అధ్యయనం చేయాలి.

17. నీటి పంపుల నిర్వహణ బాధ్యతగా నిర్వహించాలి. నీటి కుంటలు పొలాలలో బోర్ వెల్స్ రీచార్జ్ యూనిట్స్, చెక్ డమ్స్ అవసరాన్ని అందరికీ వివరించాలి.

18. సంవత్సరానికి ఒక్కసారి అయినా MLA లేదా MPల చేతుల మీదుగా బహిరంగ సభ నిర్వహించాలి.

19. ఊరి పుట్టినరోజు ఆనవాయితీని ప్రతి సంవత్సరానికి తప్పకుండా ఘనంగా నిర్వహించాలి.

20. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్, పెన్షన్, కల్యాణలక్ష్మి పథకాలను అందేలా చేయాలి. అందులో అవకతవకలు లేకుండా అమలు పరచాలి.

21. ఉత్సవ ఊరేగింపు శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకొని సరైన రీతిలో జరిగేటట్లు చేయాలి.

22. వీధి లైట్స్ నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి. సోలార్ లైట్స్ ని కాపాడాలి.

23. ఊరిలో ఇబ్బంది కలిగించే ఏ విషయమైనా రాగద్వేషాలకు అతీతంగా స్వలాభంకోసం చూసుకోకుండా కఠినంగా వ్యవహరించాలి.

24. ఊరికి సరైన సమయంలో వ్యవసాయమునకు నీరు వచ్చేటట్లు గవర్నమెంటు వారితో మాట్లాడి, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సరైన వారధిగా నిలవాలి.

25. పశువుల హెల్త్ క్యాంపు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా ఊరిలో నిర్వహించాలి.

26. సరికొత్త సాగు విధానాలు సోలార్ ఎనర్జీ ప్రాముఖ్యత, ఇంకుడు గుంతలు ఉపయోగాల మీద ఎలప్పుడూ ఆ శాఖల అధికారులచే అవగాహన సదస్సులు నిర్వహించాలి. వ్యవసాయ అధికారులతో అవగాహన సదస్సులు నిర్వహించాలి. విత్తన పంపిణీలో లోపాలు లేకుండా చూసుకోవాలి.

27. మిషన్ భగీరథ కోసం తీసిన గుంతలను, పాడైన రోడ్లు మళ్లీ పూర్వస్థితికి వచ్చేటట్లు చేయాలి.

28. ఊరిలో రైస్ మిల్లు నుంచి వచ్చే ధూళి వల్ల ఏర్పడుతున్న చర్మ సమస్యల గురించి పరిష్కారం దిశగా ఆలోచించాలి.

**రాజకీయం సంపద మార్గం కాదు - సేవామార్గం**

**నాయకుడు అనేవాడు ఎల్లప్పుడూ ప్రజా శ్రేయస్సుకోసమే పాటుపడాలి.**


అభ్యర్థి సంతకం

**దీనికిగాను ఊరి అభివృద్ధి కోసం ఇంటి పెద్ద అయిన నేను, నా కుటుంబ సహకారం ఉంటుందని మాట ఇస్తున్నాను.**

ఇంటి పెద్ద సంతకం

# గ్రామ సర్పంచ్ కి ఉండవలసిన పరిజ్ఞానం/అవగాహన

1. గ్రామ పంచాయతి మొత్తం జనాభా ఎంతమంది?
2. గ్రామంలోని ప్రధాన సమస్యలేంటి?
3. పంచాయతి పరిదిలో ఉన్న గ్రామాల ఎన్ని?
4. గ్రామము లో వృద్దులు, వితంతువులు ఎంతమందికి పెన్షన్అందుతుంది?
5. గ్రామ పంచాయతి పరిధిలో ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు?
6. గ్రామ పంచాయతిలో సంవత్సరానికి ఇంటి పన్ను ఎంత వసూలవుతుంది?
7. కేంద్ర,రాష్ట, ప్రభుత్వాల నుండి అందే గ్రాంట్సు ఏమిటి?
8. గ్రామ సభ ఎన్నిరోజులకు ఒకసారి నిర్వహించాలి?
9. పంచాయతీ కార్యదర్శి విదులేమిటి?
10. ట్రెజరీ అనగనేమి?
11. MPDO అనగా ఎవరు?
12. జిల్లా కలెక్టర్ పేరు ఏమిటి?
13. గ్రామపంచాయతి తప్పనిసరిగా చేయవలసిన విదులు ఏమిటి?
14. గ్రామ ప్రధమ పౌరడని ఎవరినంటారు?
15. పంచాయతీ ఆధాయంలో చట్టపరంగా విధ్యుత్ దీపాలకు ఎంత శాతం ఖర్చు చేయాలి?
16. అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు పెట్టే భోజన మెనూ ఏమిటి?
17. MNREGP పధకం అంటే ఏమిటి?
18. గ్రామ పంచాయతి తీర్మానం నెంబరు అంటే ఏమిటి?
19. SC,ST అట్రాసిటి చట్టం ఎవరికి సంభందించినది?
20. "రుసుము" అనగానేమి?
21. పంచాయతీరాజ్ చట్టం ఏ సంవత్సరం నుండి అమలు పరుస్తున్నారు?
22. గ్రామ ప్రస్తుత ఆరోగ్య, వైధ్యశాక ANM పేరు ఏమిటి?
23. అడిట్ అంటే ఏమిటి?
24. "జన గణ మన"పూర్తిగా పాడగలరా?
25. మినిట్స్ బుక్ అంటే ఏమిటి?




**ఇవన్నీ ఉన్నా లేకపోయినా సమాజాభివృద్ధి కోసం ఆలోచించే మొక్కవోని సంకల్పబలం ఉంటే చాలు.**

# ★ ప్రజా నాడి - గ్రామస్తుల మాటల్లో ★

1. గ్రామంలో ప్రధాన ఆర్థిక వనరులు/ ఉపాధి కార్యక్రమాలు ఏమిటి ?(ఆహార పంటలు వాణిజ్య పంటలు జీవన వృత్తులు మత్స్య సంపద ఇటుకల తయారీ ... etc)

..........................................................................................................................................

2. గ్రామంలో సేంద్రియ వ్యవసాయం సాగు లో ఉందా?

..........................................................................................................................................

3. గ్రామానికి ప్రధాన సాగునీటి వసతి ఏంటి? (కాలువలు, చెరువులు, కుంటలు...)

..........................................................................................................................................

4. గ్రామంలోని ప్రజలకు ముఖ్యమైన ఆరోగ్య సమస్య ఏమిటి ?

..........................................................................................................................................

5. గ్రామంలోని ప్రజలందరి ఇంట్లో మరుగుదొడ్డి సౌకర్యం ఉంది?

..........................................................................................................................................

6. గ్రామంలో ఏదైనా ప్రత్యేక పండుగలు / జాతరలు ఉన్నాయా?

..........................................................................................................................................

7. గ్రామానికి దగ్గరలో ఉన్న పట్టణం ఏది? అది ఎంత దూరంలో ఉంది..?

..........................................................................................................................................

# ★ వివిధ రంగాలు - ప్రజల డిమాండ్లు ★

## వైద్య - ఆరోగ్య రంగం

| S.No | రంగం | సమస్యలు/ డిమాండ్స్ |
|---|---|---|
| a) | ప్రాథమిక వైద్య కేంద్రం | |
| b) | డాక్టర్స్ అందుబాటులో ఉన్నారా? | |
| c) | మందులు అందుబాటులో ఉన్నాయా ? | |
| d) | ANM- నర్సులు ఉన్నారా? | |
| e) | అత్యవసర సేవలు (108) | |
| f) | వైద్య రంగంలో ఇతర అవసరాలు / సౌకర్యాలు | |

## అంగన్వాడి

| S.No | అంశం | సమస్యలు/ డిమాండ్స్ |
|---|---|---|
| a) | వైద్య రంగం | |
| b) | విద్యారంగం | |
| c) | ఇతర డిమాండ్లు | |

## వ్యవసాయ రంగం

| S.No | రంగం | సమస్యలు/ డిమాండ్స్ |
|---|---|---|
| a) | సాగునీటి సౌకర్యం (కాలువలు, చెరువులు, బావులు ...) | |
| b) | పురుగుల మందులు, ఎరువులు విక్రయ కేంద్రం | |
| c) | పండిన పంట నిల్వ ఉంచేందుకు గోడౌన్లు ఉన్నాయా? | |
| d) | పండిన పంట అమ్ముకోవడానికి తగిన మార్కెటింగ్ కేంద్రం అందుబాటులో ఉందా? | |
| e) | ఇతర సమస్యలు/ డిమాండ్స్ | |

## సాధారణ సమస్యలు

| S.No | అంశం | సమస్యలు/ డిమాండ్స్ |
|---|---|---|
| a) | తాగునీటి సౌకర్యాలు | |
| b) | పారిశుధ్యం/ స్వచ్ఛభారత్ | |
| c) | వీధి దీపాలు | |
| d) | రేషన్ షాప్(PDS) ప్రజాపంపిణీ వ్యవస్థ | |
| e) | గ్రామ ప్రధాన రహదారి | |
| f) | గ్రామంలోని అంతర్గత రహదారులు | |
| g) | బస్టాండ్/ బస్సు / రవాణా సౌకర్యాలు | |
| h) | విద్యుత్ సరఫరా | |
| i) | నైపుణ్య అభివృద్ధి కేంద్రం | |
| j) | స్వయం సహాయక బృందాలు (SHGs) | |
| k) | గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు | |
| l) | బెల్టుషాపులు (మద్యం దుకాణాలు) | |
| m) | గృహ సౌకర్యాలు | |
| n) | బ్యాంకింగ్ సౌకర్యాలు | |
| o) | పంచాయతీ కార్యాలయం | |
| p) | స్మశానవాటిక | |
| q) | ఇతరములు | |

**మద్యపానం, ధూమపానం**
**ఆరోగ్యానికి హానికరం...**
**ప్రతిఒక్కరు నాకెందుకులే అనుకోవడం**
**సమాజానికి హానికరం...**

**ప్రజలు, ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు, నాయకులచే నియమించబడ అధికారులు ప్రతి ఒక్కరు సమిష్టిగా కష్టపడి మంచి వైపు కృషి చేస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుంది.**



- పెండ్యాల ప్రసాద్



## మా విలువలు

చివరి శ్వాస వరకు
చేతనయినంత మంచి చేస్తూ
ఆత్మశుద్ధికై ప్రయత్నించడం!



## మా ఆకాంక్ష

2024 నాటికి మా గ్రామాన్ని
ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దడం.

## మా కర్తవ్యం

ప్రతి సంవత్సరం లక్ష్మీనగర్ గ్రామప్రజల నుండి
మరియు ఇతర ప్రభుత్వ / స్వచ్ఛంద
సేవాసంస్థలనుండి విరాళాలు స్వీకరించి
గ్రామాభివృద్ధికి వెచ్చించడం

## గ్రామ వివరాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| గ్రామంలోని జనాభా మొత్తం | 946 | స్త్రీలు | 481 | పురుషులు | 465 |
| గ్రామంలోని ఓటర్లు మొత్తం | 832 | స్త్రీలు | 433 | పురుషులు | 399 |
| గ్రామంలోని మొత్తం ఇళ్ళు | 190 | దాబా ఇల్లు | 79 | పెంకుటిల్లు | 42 |
| | | రేకుల ఇల్లు | 43 | గుడిసెలు | 26 |
| గ్రామంలోని మరుగుదొడ్ల సంఖ్య | | 180 | | | |
| గ్రామంలోని నల్లాల సంఖ్య | | 150 | | | |
| గ్రామపరిధిలోని వ్యవసాయ భూమి | | (సుమారు) 550 నుండి 600 ఎకరాలు | | | |
| గ్రామంలోని విద్యార్థుల వివరాలు | | 1 నుండి 5 వ తరగతి చదివిన వారి సంఖ్య | | | 76 |
| | | 6 నుండి 10 వ తరగతి చదివిన వారి సంఖ్య | | | 171 |
| | | ఇంటర్ చదివిన వారి సంఖ్య | | | 52 |
| | | డిగ్రీ | 42 | పీజి | 11 |
| | | బీటెక్/యంటెక్ | 49 | యంబిఎ/యంయస్ | 7 |
| | | యం.బి.బి.యస్ | 6 | | |
| ఉద్యోగుల వివరాలు | | ప్రయివేటు | 61 | ప్రభుత్వ | 3 |
| | | మిలటరీ | 4 | రిటైర్డ్ | 7 |
| గ్రామంలోని కుటుంబాలు | 215 | ఓసి | 177 | బిసి | 29 |
| | | యస్‌సి | 8 | యస్‌టి | 1 |
| గ్రామంలోని రేషన్ కార్డుల సంఖ్య | | 180 | | | |
| గ్రామంలోని వితంతువుల సంఖ్య | | 46 | | | |
| గ్రామంలోని వికలాంగుల సంఖ్య | | 26 | | | |
| గ్రామంలోని పశువుల వివరాలు | | (పశువులు కలిగివున్న కుటుంబాలు) | | | |
| | | గేదెలు | 200 | ఆవులు | 10 |
| ఇతర వివరాలు | | | | | |
| | | ట్రాక్టర్‌లు | 12 | ఆటోలు | 6 |
| | | కార్లు | 24 | కోత మిషన్‌లు | 30 |
| | | బైక్‌లు | 78 | సైకిల్‌లు | 27 |
| గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంకులు | | 2 | | | |
| బోర్వెల్ కలిగివున్న కుటుంబాలు | | 63 | | | |
| గ్రామంలోని రైతుల వివరాలు | | ఎకరంలోపు | 4 | 1 నుండి 2 ఎకరాలు | 19 |
| | | 2 నుండి 5 | 31 | 5 నుండి 10 | 18 |
| | | 10 ఎకరాలు పైన | 7 | | |
| డ్వాక్రా గ్రూపులు | | 21 | | | |
| గ్రామంలోని మొత్తం పెన్షన్‌లు | | వృద్ధాప్య | 57 | వికలాంగులు | 11 |
| | | వితంతు | 46 | ఇతర (ప్రభుత్వ) | 5 |

# గ్రామ కమిటీలు

## లక్ష్మీనగర్ సంక్షేమ సంఘం

చావా బాపారావు
కోట శ్రీనివాసరావు (వాసు)
బి. అనూరాధ
ఇ. ప్రభాకర్
పిన్నక ప్రసాదరావు
మస్తాన్ రావు
బెల్లం వెంకటేశ్వర్లు

## మంజీర పాల సమాఖ్య

జి. మాధవి
కె. సుజన
పి. వరలక్ష్మి
కె. విద్య
డి. సామ్రాజ్యం
ఎన్. పద్మ
కె. రత్న
ఎ. విజయలక్ష్మి
కె. కృష్ణవేణి
ఇ. లక్ష్మి

## వాటర్ ప్లాంట్ కమిటీ

ఎం. ప్రభాకర రావు
జి.ఎస్.ఆర్.కె. ప్రసాద్
ఎమ్. దుర్గ
పి. ఏడుకొండలు
వి. కుమారి
సి.హెచ్.అశోక్
పి. సంతోష్ రెడ్డి

## ఆలయ కమిటీ

కొమ్మాలపాటి నరసింహారావు
బత్తినీడి ఏడుకొండలు
ఆవుల సాంబయ్య
దేవభక్తుని మస్తాన్ రావు
నల్లూరి శంకర్ రావు
నల్లూరి సురేశ్
కోట శ్రీధర్
గోగినేని సుబ్బారావు
కన్నేగంటి పాపయ్య

## లక్ష్మీనగర్ గ్రామ అభివృద్ధి కొరకు విజన్ 2014-2024 లక్ష్యాలు

- మంచి నీటి ప్లాంట్ స్థాపన మరియు నిర్వాహణ.
- సేంద్రియ వ్యవసాయం మీద అవగాహన సదస్సు, నిర్వహణ, ఆచరణ మరియు మార్కెటింగ్‌కి సహకారం అందించడం.
- మద్యం అమ్మకాలను నిషేధించడం.
- మంజీరా పాల సమాఖ్యను ఏర్పాటు చేయడం.
- ఆలయ పునరుద్ధరణ చేయటం.
- మహిళామండలి భవన నిర్మాణం.
- గ్రామాభివృద్ధి కొరకు కమిటీల ఏర్పాటు.
- ఊరికి ఇరువైపుల కమాన్ల నిర్మాణం మరియు రోడ్డుకు ఇరువైపులా చెట్ల పెంపకం. తరువాత గ్రామం మొత్తం హరితహారం ఏర్పాటు చేయడం.
- గ్రామంలో జెనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేయడం.
- గ్రామస్థుల అందరి సహకారంతో పాఠశాలలో ఉన్నఅన్ని సౌకర్యాలతో నైపుణ్యం పెంపొందించడానికి శిక్షణ తరగతులు అన్ని వయసులవారికి అందించటం.
- స్మశానంలో సరియైన సౌకర్యాలు అనగా చుట్టూ ప్రహరీ, నీటి వసతి, షెడ్డులు మొదలగు వాటిని కల్పించడం కొరకు కృషి చేయటం.
- వేసవి కాలంలో చెరువులలో ఉన్న రేగడి మట్టిని గ్రామస్థులు వారి వ్యవసాయ భూములలో ఉపయోగించే విధంగా ప్రోత్సహించడం.
- సౌరశక్తితో గృహ మరియు వ్యవసాయ అవసరాలను తీర్చే విద్యుత్తును ప్రోత్సహించడం.
- ఇంకుడుగుంతలను ప్రోత్సహించడం.
- ప్లాస్టిక్ రీసైక్లింగ్‌కి పనికివచ్చే డంప్ యార్డ్‌లను నిర్మించడం.
- ఆరుబయట మలవిసర్జన నిర్మూలించడం.
- గ్రామం మొత్తం సిసి రోడ్ల నిర్మాణం పూర్తిచేయడం.
- గ్రామంలో సరియైన మురుగు నీటి వ్యవస్థ ఏర్పాటు చేయడం.
- లక్ష్మీనగర్ కమ్యూనిటి మరియు మెడిటేషన్ హాల్ నిర్మించడం.
- లక్ష్మీనగర్ స్పోర్ట్స్ సెంటర్ నిర్మించడం.
- ఆర్‌యమ్‌పి హాస్పిటల్ నిర్మించడం.
- లైబ్రరీ మరియు కమ్యూనికేషన్ సెంటర్ నిర్మించడం.
- ఇంటర్నెట్ బ్యాండ్ విడ్త్ ని పెంచడం కొరకు 3జి టవర్ ఏర్పాటు కొరకు ఐ.యస్.పి కి వినతి చేయడం
- వెటర్నరి హాస్పిటల్ నిర్మించడం.
- వివాహాది మరియు వివిధరకాల కార్యక్రమాల కొరకు ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం.
- రైతులు మరియు మహిళల సహకారసంఘాలు ఏర్పాటు చేయడం.

గమనిక: భవిష్యత్తులో గ్రామస్థులందరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే పైన పేర్కొన్నవన్నీ సాధించవచ్చు. లేకపోతే ఇవి కేవలం కాగితాలపై అక్షరాలకే పరిమితమవుతాయి. ఇందుకొరకు మనం డబ్బు / శ్రమ / సమయం వెచ్చించవలసి ఉంటుంది.


# ప్రాజెక్ట్ 1

## త్రాగునీరు మరియు ఆర్.ఓ. ప్యూరిఫయర్ ప్లాంట్









స్వచ్ఛందసేవాసంస్థ 'బాలవికాస', కాజీపేట్, వరంగల్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు

**ప్రాజెక్టు వివరాలు:**

నీటి శుద్ధీకరణ ప్లాంట్ యొక్క ఏర్పాటు మరియు నిర్వహణ

**సమస్య:**

గ్రామంలో ప్రజలు ఎక్కువగా కఠిన జలం మరియు ఫ్లోరైడ్ తో చాలా ఇబ్బందులు పడుతున్నారు.

**పరిష్కారం:**

నీటి శుద్ధీకరణ ప్లాంట్ ని ఏర్పాటు చేయడం.

**ప్రయోజనాలు:**

1. సరిగా శుద్ధి చేయబడిన నీటి వలన మానవ శరీరానికి కావలసిన ఖనిజాలు లభిస్తాయి.
2. 20 లీటర్ల నీటి ధర 3/- రూపాయలు.
3. ఉదాహరణకు ఈ వాటర్ ప్లాంట్ ద్వారా రోజుకు సుమారుగా 100కు పైగా కుటుంబాలు ఈ నీటిని వాడినట్లయితే, మనం సంవత్సరానికి 1,20,000/- రూపాయలు సంపాదించవచ్చు.
4. దాని నుండి ప్లాంట్ నిర్వహణకు దాదాపు 75,000/- రూపాయలు ఖర్చు కాగా, మనం సుమారుగా 50,000/- రూపాయలు మిగిలించవచ్చు. ఈ మిగులు ధనాన్ని గ్రామంలోని వివిధ రకాల మంచి పనుల కొరకు ఉపయోగించవచ్చు.

**ప్రస్తుత స్థితి:**

విజయవంతముగా కొనసాగుచున్నది.

**భావి అవసరాలు:**

ప్లాంట్ వద్దకు వచ్చి నీటిని తీసుకోలేని వృద్ధుల కొరకు, వారున్న చోటికే నీటిని హోమ్ డెలివరీ చేసేందుకుగాను బ్యాటరీతో పనిచేసే వ్యాన్ అవసరం.

ప్రాజెక్ట్ 2



# మంజీర పాల సమాఖ్య









విజయవంతముగా కొనసాగుచున్నది

**ప్రాజెక్టు వివరాలు:**

మంజీరా పాల సమాఖ్య

**సమస్య:**

మధ్యవర్తులు వలన ప్రతి లీటర్ ధరలో నష్టం వాటిల్లుతుంది.

**పరిష్కారం:**

10 మంది స్త్రీలతో కూడిన సొసైటీని ఏర్పాటు చేసి, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ డైరీ అనగా విజయ డైరీతో సంబంధాలు కొనసాగించవచ్చు.

**ప్రయోజనాలు:**

అన్ని ప్రభుత్వ రాయితీలను పొందడమే కాకుండా ప్రతి లీటరుకి ధర కూడా పెరుగుతుంది.

**ప్రస్తుత స్థితి:**

విజయవంతముగా కొనసాగుచున్నది.

**భావి అవసరాలు:**

పాల ఉత్పత్తిని పెంచేందుకుగాను ప్రతి రైతు రెండు గేదెలు కొనుగోలు చేసేలా బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకి ఋణాలు ఇప్పించాలి. ప్రభుత్వ పాల పథకాలను ఉపయోగించుకుని ఈ లక్ష్యాన్ని సాధించేలా నాబార్డ్ అధికారులను సంప్రదించాలి. దీనితోపాటు ప్రభుత్వ పశుసంవర్ధకశాఖ సహకారాన్ని కూడ తీసుకుని పశుసంపదను వృద్ధి చేయాలి.

## ప్రాజెక్ట్ 3 ఆలయ పునరుద్ధరణ





విజయవంతముగా పూర్తయినది

**ప్రాజెక్ట్ వివరాలు :**

**ఆలయ పునరుద్ధరణ**

**సమస్య :**

ఆలయ ప్రాంగణంలో భజన నిర్వహించడానికి సరైన స్థలం లేదు.
ఈ ఆలయం కూడా చాలా పురాతనమైనది.

**పరిష్కారం:**

భజన స్థలాన్ని విస్తరించి, గుడిని కూడా పునరుద్ధరించాలి.

**ప్రయోజనాలు :**

ప్రతిరోజు భజన మరియు పూజలలో ఎక్కువ మంది పాల్గొనడానికి చాలా సౌకర్యంగా ఉంటుంది.

**ప్రస్తుత స్థితి :**

మండప నిర్మాణం పూర్తయినది. రోజువారీ పూజలు సక్రమంగా నిర్వహించబడుతున్నాయి.

**భావి అవసరాలు :**

ప్రతి సంవత్సరం పండుగల సందర్భంగా ఉత్సవాలను నిర్వహించడానికి కావలసిన శాశ్వతనిధులను సమీకరించాలి.

# ప్రాజెక్ట్ 4



## ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం





విజయవంతముగా కొనసాగుచున్నది

**ప్రాజెక్టు వివరాలు:**

ప్లాస్టిక్ బ్యాగ్స్, ప్యాకెట్స్ నిషేధం.

**సమస్య:**

ప్లాస్టిక్ వస్తువులను ఎక్కువగా వాడడం వలన మన ఆరోగ్యానికి మరియు భూమికి చాలా హానికరం కావున, చాలా జాగ్రత్తగా వాటిని రీసైకిల్ చేయాలి.

**పరిష్కారం:**

గ్రామంలో ప్రతి ఇంటికి సరైన గ్రేడ్ కలిగిన ప్లాస్టిక్ సంచులను పంపిణీ చేయాలి. వాటిలో పోగుచేసిన ప్లాస్టిక్‌ని ప్రతి ఇంటినుంచి సేకరించి సరి అయిన రీసైకిల్ వ్యవస్థను పటిష్ఠం చేయాలి.

**ప్రయోజనాలు:**

పర్యావరణము మరియు భూమిని కలుషితం కాకుండ కాపాడవచ్చు.

**ప్రస్తుత స్థితి:**

గ్రామప్రజలు తమకివ్వబడిన సంచులలో ప్లాస్టిక్ కవర్లను పోగు చేయడం జరిగింది. చాలావరకు వారు ప్లాస్టిక్‌ను వాడడం లేదు.

**భావి అవసరాలు:**

- రీసైక్లింగ్‌కి సంబంధించి ఒక సుస్థిర వ్యవస్థ ఏర్పడవలసిన అవసరం ఉంది.
- వెర్మికంపోస్ట్ కోసం తడిచెత్తను పోగుచేసే కొన్ని స్థానాలను నిర్మించాలి.
- పొడి చెత్త విషయంలో – విఘటనము చెందలేని వ్యర్థాలను ప్రతి ఇంటినుండి సేకరించి హైదరాబాదులోని రీసైక్లింగ్ కేంద్రాలకు చేరవేసేందుకుగాను బ్యాటరీతో నడిచే వ్యాన్ అవసరం ఉంది.

# ప్రాజెక్ట్ 5 మద్యం అమ్మకం నిషేధం






చిత్తశుద్ధితో ప్రయత్నములు కొనసాగుచున్నవి

### ప్రాజెక్ట్ వివరాలు:

మద్యం అమ్మకాలను నిషేదించడం – ప్రధాన వైన్ షాప్ ని మూసివేయడం

### సమస్య:

ఇది ప్రపంచంలోని అనేక కుటుంబాలలో మరియు వారి జీవితాలలో అతి పెద్ద సామాజిక సమస్య.

### పరిష్కారం:

మొదటగా గ్రామంలోని స్త్రీలు అందరు కలిసికట్టుగా ఆ గ్రామంలోని వైన్ షాప్‌ని మూసివేయడం. మద్యం అమ్మే ఇతర బెల్టు షాపులకు కూడా నోటీసులు పంపించడం జరిగింది. దీనివలన, మద్యం అమ్మకం పూర్తిగా నిషేధించ బడుతుంది.

### ప్రయోజనాలు:

ఆరోగ్యకరమైన మరియు సంపన్నమైన కుటుంబాలు మరియు స్నేహపూరిత మైన సామాజిక జీవనం చూడవచ్చు.

### ప్రస్తుత స్థితి:

ప్రధానమైన మద్యం దుకాణం మూసివేయబడినది.

### భావి అవసరాలు:

- మిగతా రెండు బెల్టుషాపులు కూడా మూయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.
- మద్యం వల్ల వాటిల్లే హానిని గురించి ప్రజలను మరింత చైతన్యపరచవలసిన అవసరం ఉంది.

# ప్రాజెక్ట్ 6

## సౌరవిద్యుత్తుతో వీధిదీపాలు







ఎన్.ఐ.ఆర్.డి. డైరెక్టర్ జనరల్ శ్రీ ఎమ్.వి.రావు, ఐ.ఎ.ఎస్. గారికి మరియు
ఆర్.టి.పి. కి చెందిన శ్రీ మొహమ్మద్ ఖాన్ గారికి కృతజ్ఞతలు

**ప్రాజెక్ట్ వివరాలు:**

సౌర శక్తి విద్యుత్ వీధి దీపాలు - గ్రామంలో సౌర శక్తి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం.

**సమస్య:**

గ్రామంలో దాదాపు 12 గంటల పాటు విద్యుత్ పోవుచున్నది.

**పరిష్కారం:**

సౌర శక్తి విద్యుత్ లైట్లను వాడడం వలన వచ్చే ప్రయోజనాల గూర్చి గ్రామంలోని ప్రజలకు తెలియచేయాలి. గ్రామములోని వీధి లైట్లు సౌర శక్తి విద్యుత్‌తో ప్రారంభించడం జరిగినది.

**ప్రయోజనాలు:**

దీని వలన విద్యుత్ సమస్యలనుండి బయటపడవచ్చు. సహజ సిద్ధంగా లభించే వనరులను వినియోగించుకొని విద్యుత్ ఉత్పత్తి చేయడం వలన వనరులు మరియు డబ్బు కూడా ఆదా అవుతుంది.

**ప్రస్తుత స్థితి:**

సౌరవిద్యుత్తుతో పనిచేసే వీధిదీపాల స్థాపన, నిర్వహణ విజయవంతముగా జరుగుచున్నది.

**భావి అవసరాలు:**

**'మేక్ ఇన్ ఇండియా'** లో భాగంగా సోలార్ విద్యుద్దీపాలను తయారుచేసే లఘు పరిశ్రమను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను పెంచడం.

ఊరిలోని ప్రతి ఒక్కరూ తమ ఇంటికి, పొలానికి సౌరవిద్యుత్తును వాడేవిధంగా ప్రోత్సహించాలి.

ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల ద్వారా గృహ మరియు వ్యవసాయ అవసరాలకు కావలసిన సౌరవిద్యుత్తు పరికరాలపై రాయితీలు కల్పించాలి.

ప్రాజెక్ట్ 7

# కమ్యూనిటీహాలు నిర్మాణం



**ప్రాజెక్టు వివరాలు:**

కమ్యూనిటీ హాల్ నిర్మాణము మరియు నిర్వహణ (14-1-2015 నుండి 18-1-2018 వరకు)

**సమస్య:**

**ఈ గ్రామంలో క్రింది పనులను చేయడానికి ఎలాంటి సాధారణ వేదిక లేదు:**

- గ్రామ సభ నిర్వహించడం
- స్వయం ఉపాధి, యోగా తరగతులు మరియు వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలు నిర్వహణ మరియు నైపుణ్యం పెంపొందించడానికి తరగతులు ఏర్పాటు చేయడం.
- యోగా/ఆరోగ్య కేంద్రం.
- డ్వాక్రా సంఘాల (21) సమావేశాలు నిర్వహించడం.
- వెటర్నరి హాస్పిటల్.
- మహిళా మండలి హాల్.
- పండుగల సందర్భంగా క్రీడలు నిర్వహించడం.
- రక్త దాన మరియు మెడికల్ శిబిరాలు నిర్వహించడం.
- పర్యావరణం, పరిశుభ్రత మరియు వ్యక్తిగత ఎదుగుదలపై తగిన విధంగా ప్రజలను చైతన్య పరచాలి. దాని కొరకు వివిధ రకాల డాక్యుమెంటరీలను ప్రదర్శించడానికై హాల్.

**పరిష్కారం:**

లక్ష్మీనగర్ గ్రామంలో పైన పేర్కొన్న కార్యక్రమాలను నిర్వహించడం కొరకు ఒక ప్రత్యేకమైన ప్రదేశంలో ప్రజలందరికి అందుబాటులో ఉండేవిధంగా ఒక కమ్యూనిటి హాల్ ని ఏర్పాటు చేయాలి. ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారిని, వారి ఆలోచన విధానాన్ని మార్చే విధంగా కమ్యూనిటి హాల్ చాలా ఉపయోగపడుతుంది.

**ప్రయోజనాలు:**

సామాజిక, ఆర్థిక, ఐక్యత, భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక మరియు వినోద పరంగా అభివృద్ధిని ఈ ఉమ్మడి వేదిక ద్వారా సాధించవచ్చు.

**ప్రస్తుత స్థితి:** గ్రామప్రజలకు నిర్మాణావశ్యకతను వివరించడం జరుగుచున్నది.

**భావి అవసరాలు:**

75 లక్షల నుండి కోటి రూ॥ల వరకు నిధులు అవసరం. స్వచ్ఛంద, ప్రభుత్వ సంస్థల నుండి, ఎం.పి., ఎం.ఎల్.ఎ., జెడ్.పి.టి.సి. నిధులనుండి కేటాయింపులకు ప్రయత్నించాలి.

# సేంద్రీయ వ్యవసాయం పై రైతులకు శిక్షణ ఆచరణ మరియు మార్కెటింగ్



సేంద్రియ వ్యవసాయం ప్రారంభించిన లక్ష్మీనగర్ రైతులు

## ప్రాజెక్టు వివరాలు :

అన్నపూర్ణ అక్షయపాత్ర - అర ఎకరములో సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు శిక్షణ మరియు ఆచరణ.

## సమస్య :

వ్యవసాయంలో పురుగు మందులు వాడడం వలన మానవ ఆరోగ్యంపై అధిక ప్రభావం చూపిస్తుంది మరియు అది భూమికి అతిపెద్ద సమస్యగా మారింది.

## పరిష్కారం :

సహజసిద్ధంగా ఉన్న వనరుల ద్వారా సేంద్రీయ వ్యవసాయం చేయాలి. పండ్లు, కూరగాయలు మొదలగు వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌లో అమ్మటానికి సరియైన గొలుసు విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలి.

## ప్రయోజనాలు :

ఆరోగ్యం + సంపదను ఈ మిషన్ ద్వారా సాధించవచ్చు.

అర ఎకరం భూమిలో ఒక కుటుంబానికి సంవత్సరం పాటు కావలసిన కూరగాయలు, పప్పుదినుసులు సమకూర్చుకోవచ్చు.

## ప్రస్తుత స్థితి:

సేంద్రీయ వ్యవసాయం పై మే 2,3 తేదీలలో నిర్వహించబడిన రైతు శిక్షణ శిబిరం విజయవంతముగ ముగిసింది.

అన్నపూర్ణ అక్షయపాత్ర అర ఎకరం పంట పండించడానికి 5-10 రైతులు అంగీకరించారు. వారికి మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందించబడుచున్నది.

## భావి అవసరాలు:

సేంద్రీయ వ్యవసాయదారుల సంఖ్య 100 కు చేరేలా ప్రయత్నించాలి.

సేంద్రీయ వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్ వ్యవస్థకు కృషి చేయాలి. అందుకుగాను గ్రామంలోను, హైదరాబాదులోను రెండు చొప్పున అంగళ్ళు, ఒక రవాణా వాహనం అవసరం. హైదరాబాదులో సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించే పంపిణీదారులతో సంప్రదింపులు జరపాలి.

# ప్రాజెక్ట్ 9

## పచ్చని గ్రామం – మొక్కల పెంపకం



'హరితహారం' ప్రణాళిక జరుగుచున్నది







## ప్రాజెక్టు వివరాలు:

పచ్చని గ్రామం - మొక్కల పెంపకం

## సమస్య:

గ్రామంలో మొక్కల పెంపకం సరిగా లేదు.

## పరిష్కారం:

గ్రామంలో మొక్కల పెంపకం క్రింది విధంగా పెంచాలి.

గుడిలో : నక్షత్ర దేవత, పంచమ నవగ్రహ చెట్లు

పాఠశాలలో: ఔషధ, సువాసన, మందపాటి ఆకులు గల పచ్చని చెట్లు.

ఇంటి వెనకాల: పండ్లు మరియు కూరగాయల మొక్కలు.

వీధులలో: విస్తృతమైన నీడ గల చెట్లను నాటాలి.

నీటి గట్ల ఒడ్డున: నేలను కాపాడే చెట్లు నాటడం వలన అవి వర్షాలను పడేటట్లు చేస్తాయి.

స్మశాన/దహన వాటికలలో: మర్రి చెట్లు

## ప్రయోజనాలు:

గ్రామంలో మొత్తం హరితహారాన్ని ఏర్పరుస్తుంది, ఒక చెట్టు 5 మందికి జీవితకాలం వరకు సరిపోయే ఆక్సిజన్‌ను విడుదల చేస్తుంది.

## ప్రస్తుత స్థితి:

చెట్లు నాటవలసిన స్థానాల గుర్తింపు జరుగుతూ ఉంది.

నాటిన మొక్కల నిర్వహణ బాధ్యతను చేపట్టే బృందాల అన్వేషణ కొనసాగుతూ ఉంది.

'హరితగ్రామ' ప్రణాళికలో భాగంగా ఈ గ్రామానికి సహకరించేందుకుగాను సంభంధిత ప్రభుత్వ మరియు ప్రైవేటు సేవా సంస్థల బృందాలను సంప్రదించడం జరుగుచున్నది.

2015 వర్షాకాలంలో చెట్లు నాటడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# వార్తాకథనాలు

## ఐక్యతతో ఆదర్శం వైపు అడుగులు









## నీటి డబ్బాలు అందజేత



## కోలాటం.. ఉల్లాసం









## మంజీరా పాల సమాఖ్య ప్రారంభం





లక్ష్మీనగర్‌కు మహిళా భవనం మంజూరు

# ప్రణాళికతో అభివృద్ధికి అడుగులు



"స్వచ్ఛ" లక్ష్మీనగర్ ప్రారంభం





# పాల నురగలతో.. సిరులు కురిపిస్తాం





# సంక్రాంతికి ప్రతీకగా ముగ్గుల పోటీలు

లక్ష్మీనగర్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ



సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో వేసిన ముగ్గులు




**అయితే మీరు ఒక పదినిమిషాలు మీ సమయాన్ని కేటాయించి,**
**ఇది పూర్తిగా చదవండి.**

ఓ వృద్ధుడు వయసులో ఉన్నప్పుడు గొడ్డు చాకిరీ చేసి ఓ వెయ్యి బంగారు నాణాలు సంపాదించాడు. ఇంట్లో వాళ్ళకి ఎవరికీ చెప్పకుండా ఆ నాణాలను ఓ ముంతలో దాచాడు. ఇంటి వెనుకాల మామిడి తోటలో గొయ్యి తవ్వి ముంతను పాతి పెట్టాడు. అప్పటి నుంచి రోజూ ఓ సారి తోటలోకి వెళ్ళి ముంత బద్రంగా ఉందో లేదో చూసుకునేవాడు. కొన్నేళ్ళు గడచిన తరువాత ఓ దొంగ ఆ విషయాన్ని పసిగట్టాడు. ముంతలోని నాణాలన్నీ తీసేసుకుని చిల్ల పెంకులతో నింపాడు. దాన్ని మళ్ళీ గోతిలోనే పెట్టి మట్టితో కప్పేసి పరారయ్యాడు.

ఎప్పటిలానే వృద్ధుడు ఆ మరుసటి రోజు కూడా గోతిలోంచి ముంతను బయటకు తీశాడు. అందులో నాణాలకు బదులు చిల్ల పెంకులు ఉండడాన్ని చూసి లబోదిబో మన్నాడు. జరిగిన దాన్ని తలచుకుని బోరున విలపించాడు. వృద్ధుని ఏడుపు విని దారిన పోతున్నవాళ్ళంతా పోగయ్యారు.

ఆ ఊరి పెద్ద వచ్చి, ఏం జరింగిందో తెలుసుకుంటాడు. 'ప్చ్! ఇంతేనా? దీనికే అంతలా ఏడవాలా? ఇప్పుడు అసలు నష్టం ఏం జరిగింది? కష్టం ఏం వచ్చింది ఇంతకు ముందులానే ఇప్పుడూ ముంతలో నాణాలే ఉన్నాయి అనుకుంటే సరిపోతుంది కదా! ఎలాగూ పెద్దాయన వాటిని ఖర్చు పెట్టేది లేదుగా! 'అలాంటప్పుడు ఏడుపు ఎందుకు' అంటాడు ఆ గ్రామ పెద్ద చాలా మామూలుగా.

ఆ గ్రామపెద్ద మాటల్లో వివేకం ఉంది. ఉపయోగంలేని సంపదకు విలువ ఉండదు. సంపద కూడబెట్టేది మన అవసరాలు, సమాజపు అవసరాలు తీరటానికే గానీ దాన్ని చూసి మురిసిపోవడానికి కాదు.

# ఆదర్శగ్రామస్థాపనలో
# మీ ఆర్థికసహకారం అందించుట కొరకు

**మీ విరాళాలను ఈ క్రింది బ్యాంకు ఖాతాకు జమ చేయండి**

| | | |
|---|---|---|
| Customer Name | : | **Laxminagar Welfare Society** |
| Account Type | : | **Special Savings Account** |
| Account No. | : | **223 101 000 627** |
| IFSC Code | : | **ICIC0002231** |
| Address | : | **ICICI Bank Limited**<br>D.No. 6-6, Laxminagar Village,<br>Papannapet Mandal<br>Medak Dist. 502125<br>Telangana State |

ఈ పుస్తకం స్ఫూర్తితో
కొన్ని గ్రామాలైన
అభివృద్ధి పథం వైపు అడుగులేస్తే....
మా ఆశయం నెరవేరినట్లే

**లక్ష్మీనగర్**














LAXMINAGAR WELFARE SOCIETY

UNITY IS STRENGTH

# లక్ష్మీనగర్ గ్రామం

## ఐకమత్యమే మహాబలం

పాపన్నపేట మండలం, మెదక్ జిల్లా - 502125, తెలంగాణ

www.ourlaxminagar.org

# లక్ష్మీనగర్

# హరితహారం





## చెట్లు పిలిస్తే, వానలు పలకరిస్తాయి

పాపన్నపేట మండలం, మెదక్ జిల్లా - 502125, తెలంగాణ

www.ourlaxminagar.org


నీడనిచ్చే గూడు నేనే... నువ్వు కట్టే బట్ట నేనే
ఆయువు నేనే... ప్రాణవాయువు నేనే
కాడె నేనే, పాడె నేనే... నిన్ను కాల్చే కట్టె నేనే
నేను తరువుని... నీ బ్రతుకుతెరువుని
కన్ను విప్పి గాంచవా!
ఒక్క మొక్కైనా పెంచవా!



ఈ పుస్తకంలో
'లక్ష్మీనగర్‌లో హరితహారం'
అనే 'మొక్కల పండుగ'ను జరుపుకున్న విధానాన్ని వివరించడం జరిగింది.

విత్తుగా ఉన్నపుడు
    నువ్వెవరికీ తెలియదు.
భూమిని చీల్చి మొలకగా మారినా
    నిన్నెవరూ పట్టించుకోరు.
ఓపికపట్టి మొక్కవై ఎదిగినా
    నిన్నెవరూ గమనించరు.
ఎండవానలకోర్చి చెట్టుగా మారినపుడు
    నిన్ను గుర్తిస్తుందీ లోకం.
కాయలు కాచి పళ్ళనిస్తున్నప్పుడు
    నీ వెంటపడుతుందీ సమాజం.
మహావృక్షమై ఎదిగిననాడు
    నీ నీడకై పరితపిస్తుందీ ప్రపంచం.

# యద్భావం తద్భవతి



ప్రపంచాన్ని ప్రగతిదిశగా మలుపుతిప్పే
అద్భుత ఆవిష్కరణ కూడా
మొదలయ్యేది మనస్సులోనే!
సంకల్పమే సృజనకు నాంది!



# అసలు మొక్కలనెందుకు నాటాలి? 1

త్రాగే నీటిని మనం లీటరు రూ. 20/- చొప్పున కొనుక్కోవలసి వస్తుందని 30 ఏళ్ళ క్రితం అసలు ఊహించలేదు.

అయినా ఇప్పుడు మనం మంచినీటిని కొనుక్కుంటున్నట్లే మరో 30 ఏళ్ళ తరువాత కలుషితం కాని స్వచ్ఛమైన ప్రాణవాయువును కూడా మనం ఖచ్చితంగా కొనుక్కోవలసి ఉంటుంది.

అటువంటి పరిస్థితుల్లో 2050 తరువాత జన్మించబోయే ప్రతి ఒక్క శిశువు కోసం, తన జీవితానికి సరిపోయే ప్రాణవాయువును కొనుక్కునేందుకుగాను రూ. 50 కోట్లు అవసరమవుతాయి.


ఇప్పటివరకు గాలిపై పన్ను లేదు. కాని ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో గాలిపై పన్ను విధించినా ఆశ్చర్యపడనక్కరలేదు.

వాస్తవమేమిటంటే ప్రతి చెట్టు ఐదుగురు వ్యక్తులకు జీవితాంతం కావలసిన ప్రాణవాయువును అందిస్తుంది. అంటే ప్రతి చెట్టు దాదాపు 25 కోట్ల రూపాయల విలువ చేసే ప్రాణవాయువును అందిస్తుందన్నమాట.

చెట్టు ద్వారా మనకందే అనేక ఫలాలలో ఇదొక మచ్చుతునక మాత్రమే.

అందుకే రానున్న కాలంలో ఎదురవబోయే విపత్కర పరిస్థితులను వారించడానికి మనమందరం చెట్లు నాటే ఉద్యమాన్ని చేపట్టాలి.

సూచన: 'మనమెలాగూ కలకాలం ఇక్కడే ఉండిపోయేవాళ్ళం కాదుగదా! మనం పోయిన తరువాత ఇక్కడ ఏం జరిగితే మాత్రం మనకేమిటి?' అని భావించడం పొరబాటు. మరణంతో మన కథ అంతమైపోదు. మన నిజ స్వరూపమైన జీవుడు ఈ శరీరాన్ని వదిలి మరో శరీరాన్ని ధరించే ప్రక్రియ పేరే మరణం. అది పగటికి, పగటికి మధ్య గడిచే రాత్రి వంటిది మాత్రమే. మన ఈ జీవన ప్రయాణం ఈ శరీరంతో అంతమయ్యేది కాదు. కనుక మనమే మళ్ళీ మరో శరీరంతో ఈ ప్రపంచంలోకే తిరిగి రావలసి ఉంటుంది. అంతేకాక రేపు ఇక్కడ జీవించబోయేది మన పిల్లలు, మన పిల్లల పిల్లలు మాత్రమే. మన రక్తం పంచుకు పుట్టిన మన వారసుల కోసం పీల్చుకోవడానికి అనువైన గాలి కూడా లేని కలుషిత ప్రపంచాన్ని అప్పజెప్పడం ఎంతవరకు సబబు? అందుకే మనల్ని అనుక్షణం పాలించి పోషిస్తున్న ప్రకృతిమాతను సంరక్షించుకోవడం కోసం అందరం కలిసి చెట్లు నాటుదాం.



# అసలు మొక్కలనెందుకు నాటాలి? 2

ప్రకృతిలోని అంశాలన్నీ పరస్పర సంబంధాన్ని కలిగి ఉంటాయి. అంటే ప్రకృతిలోని ప్రతి అంశము మరొక అంశంపై ఆధారపడి మనుగడ సాగిస్తూ ఇంకొక అంశానికి తాను ఆధారమై ఉంటుంది. ఇవన్నీ ఒక వలయంగా ఏర్పడి ఉంటాయి. ఈ గొలుసులో ఏ భాగం దెబ్బతిన్నా సమస్త ప్రకృతిలోనూ క్రమం తప్పుతుంది. ఇవన్నీ తగుపాళ్ళలో ఉన్నపుడే ప్రకృతి సమతుల్యత దెబ్బతినకుండా కొనసాగుతుంది.

ఉదాహరణకు వన్యమృగాల సంరక్షణలో భాగంగా పులులను సంరక్షించుకోవడం కోసం అభయారణ్యాలను ఏర్పాటు చేయడం మొదలైన చర్యలు ప్రభుత్వం చేపడుతూ ఉండడం మనం చూస్తూ ఉంటాం. పులులు క్రూరమృగాలు కదా! వాటిని ఎందుకు సంరక్షించడం అని మనకు సంశయం కలుగవచ్చు. ఈ విషయంలో ప్రకృతివలయం ఈ క్రిందివిధంగా పనిచేస్తుంది.

పులులే లేకపోతే - ఎక్కువ సంతానాన్ని ఉత్పత్తి చేసే శాకాహారులైన లేళ్ళు మొదలైన జంతువుల సంఖ్య మితిమీరి పెరిగిపోయి అవి అన్నీ అడవిలోని ఆకులు అలములను తినడం మొదలుపెట్టడంతో మొత్తం అరణ్యంలో పచ్చదనమే తరిగిపోతుంది. అడవులు పలుచబడిపోతే దాని దుష్ప్రభావం వాతావరణంపైన పడి వర్షాలు తగ్గిపోయి, ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. తద్వారా అది భూతాపం పెరగడానికి కూడ కారణమవుతుంది. మాంసాహారులైన పులులు తమకు ఆహారమైన ఇటువంటి శాకాహారులైన జంతువుల సంఖ్యను అదుపులో ఉంచడంలో ప్రధానపాత్ర పోషించి అడవుల మనుగడను సంరక్షించడంలో తగు పాత్ర పోషిస్తాయి.

సృష్టిలోని ప్రతి అణువు దాని స్థానంలో అది తగు పాత్ర పోషించేలా తీర్చిదిద్దిన సృష్టికర్త అద్భుత సృజనాత్మకతకు ఇదొక చిన్న ఉదాహరణ మాత్రమే.

కనుక ఈ ప్రకృతిచక్రాన్ని అనుసరిస్తూ ప్రకృతి సమతుల్యతను కాపాడడం మనందరి ప్రధాన కర్తవ్యం.

అందుకే మనం చెట్లను నాటాలి.



# అసలు మొక్కలనెందుకు నాటాలి? 3

## ఓ మనిషీ! ఏమిటి నీ చిరునామా?

ఉదాహరణకి కె. సత్యనారాయణ, ఇం.నెం.6/11, రోడ్ నెం. 3, లక్ష్మీనగర్, మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, భారతదేశం, ఆసియా ఖండం, భూగోళం, సౌరకుటుంబం, పాలపుంత, విశ్వం. ఈ విశ్వంలో కోటానుకోట్ల నక్షత్రవీథులు, కోటానుకోట్ల నక్షత్రాలు, కోటానుకోట్ల గ్రహాలు ఉన్నాయి. మనముంటున్నది 'పాలపుంత' అనే నక్షత్రవీథిలో, సూర్యుడనే నక్షత్రం చుట్టూ తిరుగుతున్న భూమి అనే గ్రహం పైన.

ఈ అనంత విశ్వంలో మరెన్ని కోట్ల పాలపుంతలున్నాయో, వాటిలో ఎన్ని సూర్యుణ్ణి పోలిన నక్షత్రాలు, సౌరకుటుంబాలు, వాటిలో భూమిని పోలిన గ్రహాలు ఎన్ని ఉన్నాయో మనకు తెలియనే తెలియదు. పైన తెలిపిన మన చిరునామాను పరిశీలిస్తే మనం ఈ విశ్వంలో ఎంతటి సూక్ష్మాతిసూక్ష్మజీవులమో అర్థమవుతుంది. అటువంటి మన మనుగడకు ఏకైక ఆధారమైన ఈ భూమిని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిదీ. మన జాతి ఉనికి కనుమరుగు కాకుండా ఉండాలంటే మన గ్రహాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉంది.

అందుకే... దయచేసి ప్రతి ఒక్కరూ చెట్లు నాటండి.



# అసలు మొక్కలనెందుకు నాటాలి? 4


## చెట్లు నాటితే వర్షాలు ఎందుకు పడతాయి?

సూర్యరశ్మి భూమిపైన పడడం వల్ల భూమి పైన నీరు ముఖ్యంగా నదీజలం, సముద్రజలం ఆవిరి కావడం వల్ల మేఘాలు ఏర్పడతాయి అన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాగే చెట్లపై పడ్డ వాననీటినుండి చెట్లు ఒక శాతం మాత్రమే తీసుకుని మిగిలిన నీటిని ఆకుల ద్వారా ఆవిరి రూపంలో వాతావరణం లోకి పంపిస్తాయి. అలా పంపించబడ్డ నీటి ఆవిరి చల్లగా కూడ ఉండడం వల్ల మేఘాలు వర్షిస్తాయి.

ఒక 'ఓక్' చెట్టు సంవత్సరంలో 1,51,100 లీటర్ల నీటిని వాతావరణంలోకి పంపిస్తుంది.

ఒక ఎకరం మొక్కజొన్న పంట రోజుకి 11,400 నుంచి 15,100 లీటర్ల వరకు నీటిని ప్రతిరోజు వాతావరణంలోకి వదులుతుంది.

చెట్లు నాటిన కొన్ని గ్రామాల్లో వర్షాలు ఎక్కువగా పడడమే అందుకు నిదర్శనం. చెన్నప్పగారి పల్లె అనే గ్రామము మరియు దాని చుట్టుప్రక్కల గ్రామాలలో ఈ సత్యాన్ని ప్రత్యక్షంగా గమనించవచ్చు. ఈ ప్రాంతంలో ఎక్కువ వర్షపాతం నమోదు కావడానికి గల కారణాలను పరిశోధించడానికి మన దేశం నలుమూలలనుండే కాక, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలనుండి కూడ శాస్త్రవేత్తలు, విద్యార్థులు వస్తూ ఉంటారు. చెట్లు నాటడం వల్లనే ఈ గ్రామంలో వర్షపాతం గణనీయంగా పెరిగింది.




ఆ గ్రామస్థులు నాటిన చెట్ల రకాలు - వేప, కానుగ, మామిడి, చింత, టేకు, వెదురు, ఉసిరి మొదలైన 20 రకాల చెట్లు మరియు కొన్ని ప్రాంతాల్లో బోధగడ్డి, పశుగ్రాస విత్తనాలు కూడ చల్లేవారు.

మొత్తం నాటిన చెట్ల సంఖ్య: 40,000.

నాటిన ప్రదేశాలు : ఊరిలోను, ఊరి పొలిమేరలలో ఉన్న కొండలు, అడవుల్లో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో నాటారు.

వీరికి సహకారమందించినవారు : ఎన్.టి.జి.ఎఫ్.సి., ఫౌండేషన్ ఫర్ ఇకొలాజికల్ సొసైటీ, అనంత పర్యావరణ పరిరక్షణ సమితి. ఈ బృహత్ప్రణాళికకు తొలి అడుగు వేసినవారు : ఇరి కుమారప్ప నాయుడు.

ఫలితం : రెండు సంవత్సరాలలో ఈ ఊరిలోని చెరువులు, జలాశయాలు నీటితో నిండిపోయినవి.



ఏళ్ళతరబడి నీరులేని జలాశయం 40 వేల చెట్లు నాటిన రెండేళ్ళలో తిరిగి నీటితో నిండిన దృశ్యం

**మొక్కలు ఎందుకు నాటాలన్న ప్రశ్నకు ఎన్నో ప్రధాన కారణాలున్నాయి. ఇంతవరకు చర్చించినవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.**

మన భూగోళాన్ని కాపాడుకోవడానికి

వర్షాలు పడి మంచి పంటలు పండడానికి

భూతాపం (గ్లోబల్ వార్మింగ్) పెరగకుండా ఉండడానికి
(ఎ.సి.లు వద్దు, చెట్లే ముద్దు)

మనం స్వచ్ఛమైన గాలిని పీల్చుకోగలగడానికి

చక్కటి ఆరోగ్యానికి

అందమైన ప్రకృతితో మానసిక
ఆనందాన్ని, ప్రశాంతతను
పొందడానికి

... ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో
లాభాలున్నాయి.

పైన చెప్పినవి కొన్ని మాత్రమే.



ఏ ఋతువులో దొరికే పండ్లను ఆ ఋతువులో
తినడం ఆరోగ్యానికి చాలా మంచిది.
ప్రతిరోజు భోజనంలో ఆకుకూరలతో చేసిన కూరను
తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి.
ఆయుర్వేదంలో - ఆరోగ్యాన్ని సంరక్షించేవి,
భయంకర రోగాలను తగ్గించేవి అయిన
మూలికలన్నీ లభించేది చెట్లనుంచే.

# చెట్టు విలువ తెలుసా?

ఒక సంవత్సరంలో ఒక చెట్టు 12 కె.జి.ల కార్బన్ డయాక్సైడ్ తీసుకుని ఆరుగురు సభ్యులున్న కుటుంబానికి ప్రాణవాయువునిస్తుంది.

**55 సంవత్సరాల వయసున్న ఒక చెట్టు...**

- 5.3 లక్షల రూపాయల విలువైన ఆక్సిజన్‌ను ఇస్తుంది
- 6.4 లక్షల రూపాయల విలువైన మట్టిని - కొట్టుకుపోకుండా కాపాడుతుంది
- 10.5 లక్షల రూపాయల విలువైన చల్లదనాన్నిస్తుంది
- 6.4 లక్షల రూపాయల విలువైన భూసారాన్ని అందిస్తుంది
- 5.5 లక్షల రూపాయల విలువైన గూడు, నీడ అందిస్తుంది

ఇవి కాక... పూలు, పండ్లు, తేనె, ఆహ్లాదం - ఇవన్నీ అదనం.

చెట్టిచ్చే ఆక్సిజన్ కు వెల కట్టకపోతే మాత్రం

**ఒక చెట్టు కూలితే నష్టం 34 లక్షలు**


అదే చెట్టిచ్చే ఆక్సిజన్ కు కూడ వెలకడితే ప్రక్క పేజీలో తెలిపిన విధంగా

ప్రతి చెట్టు విలువ 5 కోట్ల 34 లక్షలు

## వృక్షో రక్షతి రక్షితః

**చెట్లు నాటితే క్షేమం - చెట్లు నరికితే క్షామం**

**చెట్లే ప్రగతికి మెట్లు - చెట్లు నరికితే ఇక్కట్లు**




- ఒక రోజులో ఒక వ్యక్తి 3 సిలిండర్ల పరిమాణం కలిగిన ఆక్సిజన్ ను పీల్చుతాడు
- సబ్సిడీ లేకుండ ఒక ఆక్సిజన్ సిలిండర్ ఖరీదు సుమారు రూ. 700/-. అంటే ఒక రోజులో ఒక వ్యక్తి రూ. 2,100/- విలువ చేసే ఆక్సిజన్‌ను తీసుకుంటాడు. సంవత్సరంలో వ్యక్తి పీల్చే ఆక్సిజన్ విలువ రూ. 7,66,500/-
- మనిషి సగటు జీవితకాలం 65 సంవత్సరాలనుకుంటే ఒక వ్యక్తి తన జీవితంలో పీల్చే ఆక్సిజన్ ధర రూ. 5 కోట్లు.
- మన పరిసరాలలో ఉండే చెట్ల నుండి ఈ ఆక్సిజన్ అంతా ఉచితంగా లభిస్తుంది.
- చెట్టు నుండి లభించే ఆదాయం గురించి తెలియక భారీ సంఖ్యలో చెట్లను నరకుతూ ఉన్నారు. ఇది చాలా దారుణం.


**చెట్ల విలువను తెలుసుకుందాం! చెట్లను కాపాడుకుందాం!**

# లక్ష్మీనగర్‌లో ఉన్న నేల వివరములు:

- లక్ష్మీనగర్‌లో తూర్పు దిక్కున ఉన్న భుమిలో కొంత నల్లరేగడి, కొంత చెలక భూమి, కొంత  చవుడు కలసిన భూమి ఉంది. దీనిలో వరి, చెఱకు బాగా పండుతాయి.
- దక్షిణదిశలో ఉన్న పొలము కొంత  చెలక భూమి, కొంత గులక భూమి. ఈ భూమిలో కూడ వరి, చెఱకు పండుతాయి.
- పడమర దిక్కున చిన్న చిన్న రాళ్ళు కలసిన చెలక భూమి కొంత, రేగడి కలసిన చెలక భూమి కొంత ఉన్నది. పడమటి పొలంలో వరి, చెఱకు, మొక్కజొన్న, జొన్న - ఇలా అన్ని పంటలు పండుతాయి. అలాగే అన్ని రకాల కూరగాయలు కూడ పండుతాయి.
- ఉత్తరములో కొంత చవుడు కలసిన భూమి, కొంత నల్ల భూమి, కొంత చిన్న రాయి కలసిన ఎర్రభూమి, చెలకభూమి ఉన్నది. దీనిలో వరి, చెఱకు, మొక్కజొన్న, జొన్న, పండ్లతోటలు - ఇవి అన్నీ పండుతాయి, కాయగూరలు కూడ పండుతాయి. ఇదే భాగంలో 30 ఎకరాల మామిడి తోట ఉన్నది.
- లక్ష్మీనగర్ లోని భూమి చాలా విలువైనది. ఈ ఊరిలో ఇళ్ళు ఉన్న భూభాగమంతా చలక భూమి. ఈ భూమిలో చెట్లు, కాయగూరలు, పూల చెట్లు, పండ్ల చెట్లు, వివిధరకాల పూలు పండుతాయి. అలాగే లక్ష్మీనగర్ చుట్టుప్రక్కల ఉన్న పొలాల్లో కూడ అన్ని రకాల పంటలు పండుతాయి.
- చక్కని నేలలతోబాటు కష్టించి పనిచేసే లక్ష్మీనగర్ రైతులు తమ గ్రామాన్ని సస్యశ్యామలంగా తీర్చదిద్దగల సామర్థ్యం కలిగినవారు. మానవప్రయత్నానికి గ్రామదేవత పోచమ్మతల్లి, శ్రీరాములవారి అనుగ్రహం తోడైతే బంగారాన్ని పండించగలమని ఆ ఊరి ప్రజల నమ్మకం.
- లక్ష్మీనగర్ మట్టి వాసన, ఆ పొలాల నుంచి వీచే గాలిని పీల్చినవారు మళ్ళీ మళ్ళీ ఆ ఊరికి రావాలనుకుంటారన్నది అక్కడి గ్రామస్థుల విశ్వాసం.

# ఒక గ్రామంలో ఎన్ని చోట్ల నాటవచ్చు?

మనం సాధారణంగా ఒక గ్రామాన్ని మొక్కలు పెంచే విషయంలో తొమ్మిది ప్రధాన భాగాలుగా విభజించవచ్చు. అవి: 1) ప్రధాన రహదారులు 2) దేవాలయాలు 3) పాఠశాలలు 4) చెరువులు 5) స్మశానం 6) పొలం గట్లు 7) ఊరి పొలిమేరలు 8) పంచాయితీ కార్యాలయం మొదలైన కార్యాలయాలు మరియు వ్యాపారసముదాయాలు 9) ఇళ్ళు. వీటిలో ఒక్కొక్క చోట ఒక్కొక్కవిధమైన మొక్కలను నాటవలసి ఉంటుంది.



## మా గ్రామంలో మేము మొక్కలునాటే ప్రక్రియను మొదలుపెట్టిన విధానం:

మొట్టమొదటిగా మేము గ్రామంలో ప్రజల అభిరుచులను తెలుసుకునేందుకు, మొక్కలు నాటడం విషయమై వారిని చైతన్య పరిచేందుకు ఒక సర్వే నిర్వహించాము. అదే సమయంలో వారికి **'మొక్కలనెలా నాటాలి?'** అనే కరపత్రాన్ని కూడా పంచడం జరిగింది.

## మొక్కలనెలా నాటాలి?

మొక్కలకోసం తీసే మట్టిని రెండు భాగాలుగా చేసుకోవాలి.

1) గుంతలలోని పైభాగం మట్టి సారవంతంగా ఉంటుంది. దానిని గుంతకు కుడివైపున వేసుకోవాలి. పశువుల ఎరువును గాని, వేప పిండిని గాని ఈ మట్టిలోనే కలుపుకోవాలి. మొక్కలు నాటినపుడు మొదటగా ఈ మట్టిని గుంతలో నింపాలి.
2) గుంతలో మిగతా సగం మట్టిని గుంతకు ఎడమవైపునకు వేసుకోవాలి. ఈ మట్టిలో సారం అంతగా ఉండదు. మొక్కను నాటిన తరువాత ఈ మట్టిని పైభాగంలో వేయాలి. కొన్ని రోజుల తరువాత ఈ మట్టి సారవంతంగా తయారవుతుంది.

- మొక్కలు నాటే రోజున మీ కుటుంబసభ్యులందరిని భాగస్వాములను చేస్తూ ఒక పండుగ వాతావరణంలో ఈ మొక్కలు నాటుకోవాలి.
- మొక్క నాటిన వెంటనే మట్టిని గట్టిగా తొక్కి, ఊతంగా ఒక కర్రను నాటి చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేయాలి. నీరు తగిన మోతాదులో పోయాలి.
- మీరు మొక్కను ఏ తేదీ నాడు నాటారో అదే తేదీ రోజున సంవత్సరం తరువాత మీరు నాటిన మొక్కకు 'పుట్టినరోజు' వేడుకలు నిర్వహించండి. మీరు నిర్వహించే ప్రతి మొక్కల పుట్టినరోజు, మీ భవిష్యత్తుకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది ప్రతిరోజు.


లక్ష్మీనగర్ వెల్ఫేర్ సొసైటీ
గ్రామం - లక్ష్మీనగర్, మం॥ పాపన్నపేట, జిల్లా - మెదక్.

| క్రమ సంఖ్య | యజమాని పేరు (ఇంటిపేరుతో సహా) | పూల చెట్లు | నీడనిచ్చే చెట్లు | పండ్ల చెట్లు | ఫోన్ నెం. |
|---|---|---|---|---|---|

పూల చెట్లు ______
నీడనిచ్చే చెట్లు ______
పండ్ల చెట్లు ______
మొత్తం ______

ఆరోగ్యకరమైన, అభివృద్ధికర ఆదర్శ గ్రామంగా లక్ష్మీనగర్‌ను తయారు చేయటమే మా ఆకాంక్ష, మా లక్ష్యం.

ఆ కరపత్రానికి వెనుకవైపు ఈ అభ్యర్థనపత్రం ముద్రించబడింది.

# మా ఊరి అవసరాలు...

## పూల మొక్కలు

| | |
|---|---|
| బంతి | 10 |
| చామంతి | 138 |
| క్రోటన్ | 2 |
| డాలియా | 24 |
| గన్నేరు | 10 |
| గెర్బెరా | 39 |
| గుల్‌మొహర్ | 19 |
| జాస్మిన్ | 57 |
| కనకాంబరం | 5 |
| లిల్లీ | 35 |
| మందారం | 46 |
| ముత్తైద | 1 |
| నందివర్ధనం | 24 |
| నైట్ క్వీన్ | 1 |
| కాగితం పూలు | 6 |
| పారిజాతం | 7 |
| గులాబి | 222 |
| సంపెంగ | 5 |
| సన్నజాజి | 4 |
| శివగన్నేరు | 15 |
| టెంపుల్ ట్రీ | 3 |
| వెన్నముద్ద | 4 |
| విరజాజి | 5 |
| తెల్ల గన్నేరు | 4 |
| మొత్తం | 686 |

## పండ్ల చెట్లు

| | |
|---|---|
| ఉసిరి | 41 |
| అంజీర | 11 |
| అరటి | 13 |
| కొబ్బరి | 823 |
| సీతాఫలం | 9 |
| ద్రాక్ష | 1 |
| జామ | 50 |
| కమలా | 9 |
| నిమ్మ | 61 |
| మామిడి | 320 |
| నేరేడు | 19 |
| బత్తాయి | 141 |
| పనస | 16 |
| బొప్పాయి | 9 |
| దానిమ్మ | 65 |
| రేగు | 1 |
| సపోటా | 171 |
| పనస | 4 |
| వెలగ | 5 |
| మొత్తం పండ్ల చెట్లు | 1769 |

## ఇతరములు (నీడనిచ్చేవి)

| | |
|---|---|
| అశోక | 33 |
| బాదం | 16 |
| జమ్మి | 6 |
| వేప | 37 |
| తాటి | 5 |
| రావి | 2 |
| టేకు | 283 |
| కలబంద | 1 |
| మొత్తం | 383 |

| | |
|---|---|
| పూల మొక్కలు | 686 |
| పండ్ల చెట్లు | 1769 |
| ఇతర చెట్లు | 383 |
| మొత్తం చెట్లు | 2838 |

ఎవరికి ఇష్టమైన చెట్లను వారికి అందజేయడం వల్ల వారు ఆ చెట్లను ప్రేమగా పెంచుతారనే ఉద్దేశంతో ముందుగా ఇంటింటికి మేము సర్వే చేయడం జరిగింది. ఈ ఊరి వివరాలు సేకరించడం జరిగింది.

ప్రభుత్వ, ప్రైవేటు, స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థల ద్వారా పైన తెలిపిన మొక్కలను ఇంటింటికి అందించుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి.

# మొక్కలు నాటడం కోసం మేము స్థాపించుకున్న కమిటీ

**అధ్యక్షులు:** గ్రామ సర్పంచ్
**కార్యదర్శి:** రావూరి రాజ్యలక్ష్మీ
**కోశాధికారి:** కె. జ్యోతిప్రకాష్,
**కార్యవర్గ సభ్యులు:**
జమ్ముల సురేష్ రెడ్డి, అధ్యాపకులు
గోగినేని రాజ్యలక్ష్మి
మల్లిపెద్ది శేషకుమారి
కొమ్మలపాటి అమ్మాజి
కె.నాగశిరోమణి
యలమంచి విజయ
నల్లూరి నాగదుర్గ
ఆవుల కృష్ణకుమారి
ఎస్. సరిత
పాశం లక్ష్మి
బెల్లం ప్రియాంక

మొక్కలు నాటవలసిన ప్రదేశాలు, నాటడం, పెంపకం, అందుకు కావలసిన ఆర్థిక వనరుల సేకరణ మొదలైన విషయాలను గురించి కమిటీ చర్చించి తగు నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తుంది.

శ్రీ ఎం. సంతోష్, శ్రీ బెల్లం వెంకటకృష్ణ, శ్రీ కొమ్మాలపాటి చంద్రశేఖర్, శ్రీ కె. పాపయ్య, శ్రీ కోట వాసు, శ్రీ బత్తిన ఏడుకొండలు గార్లకు మరియు మాకు సహకరించిన ఇతర గ్రామస్థులందరికి ప్రత్యేక అభినందనలు.



# కమిటీ
# ప్రారంభ కార్యక్రమాలు







# మొక్కలు ఎక్కడ దొరుకుతాయి?

- స్థానిక 'హరితహారం' నర్సరీలు
- హెచ్.ఎమ్.డి.ఎ. నర్సరీలు http://www.hmda.gov.in/nursery.html

  1. తెల్లాపూర్ 2. శంషాబాద్ 3. హకీంపేట్ 4. చెర్లపల్లి
- ప్రైవేటు నర్సరీలు

## గో గ్రీన్ ఛాలెంజ్

ఇప్పటివరకు మీరు మొక్కలనెందుకు నాటాలో, మొక్కలు ఎక్కడ దొరుకుతాయో తెలుసుకున్నారు కదా! అయితే "ఓ మొక్క నాటండి ఛాలెంజ్' తీసుకోండి. ఇందుకు మీరు చేయవలసినదల్లా...

1) మంచి మొక్క నాటండి, దాన్ని ఫొటో తీయండి
2) త్రికరణశుద్ధిగా మీ మనస్సాక్షి మీద ప్రమాణం చేస్తూ ఆ మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోండి.
3) ఆ ఫొటోని మీ 'ఫేస్‌బుక్' లేదా 'ట్విట్టర్' ఎకౌంట్ లో పోస్ట్ చేయండి. పోస్ట్ చేసేటప్పుడు మీరు మరో ఐదుగురి పేర్లను ఈ ఛాలెంజ్ (సవాలు) తీసుకోవడానికి ప్రతిపాదించండి.

గుర్తుంచుకోండి - మీ మొక్క నాటే ఫొటో, మీ సందేశం మరియు ఐదుగురి పేర్లతోపాటు #growgreenchallenge అనే అక్షరాలను తప్పక టైప్ చేయండి. ఎంతోమంది వివిధరంగాలకు చెందిన ప్రముఖులు ఈ ఛాలెంజ్‌ను స్వీకరించారు.

'గోగ్రీన్ ఛాలెంజ్' స్వీకరించిన ప్రముఖులలో కొందరు...



బ్యాడ్‌మింటన్ క్రీడాకారిణి 'పద్మశ్రీ' కుమారి పి.వి.సింధు



బ్యాడ్‌మింటన్ క్రీడాకారుడు 'పద్మభూషణ్' శ్రీ పుల్లెల గోపీచంద్



ఐ.టి. సెక్రెటరీ శ్రీ జయేశ్ రంజన్

# మొక్కలు నాటడానికి కావలసిన పరికరాలు





- డొజర్ ట్రాక్టర్
- జె.సి.బి.
- గుంతలు త్రవ్వే యంత్రం
- వర్మి కంపోస్ట్
- ట్రాక్టర్
- ట్రీ గార్డ్స్
- నీరు పోసే క్యాన్స్
- నీటి ట్యాంకర్
- కర్రలు
- హేక్సా బ్లేడ్స్
- పురికొస (సుతిలి)
- నీటి పైప్
- చెట్లను ట్రిమ్ చేసే కత్తెర



# ఇంటి వ్యర్థాలతో సేంద్రియ ఎరువును ఎలా తయారుచేసుకోవాలి?

మన ఇంటినుండి వచ్చే సేంద్రియ వ్యర్థాలను బయటికి పంపకుండా మన ఇంటి దగ్గరే సేంద్రియ ఎరువును తయారు చేసే గుంతను నిర్మించి అందులో వేసి ఎరువుగా మార్చుకుంటాము. అలా తయారైన ఎరువును మన ఇంట్లో మొక్కలకు వాడవచ్చు.



## సేంద్రియ వ్యర్థాల గుంత (Bio-waste pit)ను నిర్మించుకోవడం :

గుంత వ్యాసము : 1.5 అడుగులు, గుంత లోతు : 3 అడుగులు

గుంత యొక్క మూత : 2X2 చ॥ అడుగులు, మధ్యలో మూత : 9X9 చ॥ అంగుళములు.

## ఇంటి దగ్గర వ్యర్థాల నిర్వహణ :

1. ప్లాస్టిక్ ను వాడకూడదు.
2. మన ఇంట్లోకి అనివార్యంగా వచ్చే ప్లాస్టిక్‌ను (పాల ప్యాకెట్లు, నూనె ప్యాకెట్లు మొ॥) శుభ్రం చేసి ఇంట్లో ఒక దగ్గర ప్రోగు చేసి ఉంచాలి. అలా ప్రోగైన ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్‌కి పంపవచ్చు.
3. జైవిక (సేంద్రియ) వ్యర్థాలను మరియు పొడి వ్యర్థాలను ఇంటి దగ్గరే వేరు చేయాలి.
4. జైవిక (సేంద్రియ) వ్యర్థాలను మనం ముందుగా నిర్మించుకున్న సేంద్రియ వ్యర్థాల గుంత (Bio-waste pit )లో వేయాలి.
5. ఎల్లప్పుడూ గుంతను మూసి ఉంచాలి.
6. ఒక గుంత సేంద్రియ వ్యర్థాలతో నిండిన తరువాత మరో గుంతను త్రవ్వుకుని దానిని ఉపయోగించాలి. మొదటి గుంతలోని సేంద్రియ వ్యర్థాలు కొన్ని నెలల తరువాత సేంద్రియ ఎరువుగా మారుతాయి. అలా తయారైన ఎరువును మొక్కలకు వాడవచ్చు.

## ఈ పద్ధతి వల్ల ఉపయోగాలు :

1. ఇళ్ళలో వచ్చే చెత్తను శుభ్రం చేయడం మన ప్రభుత్వాలకు తలకు మించిన భారంగా మారింది. పైవిధంగా మన కాలనీలను చెత్త లేని / ప్లాస్టిక్ లేని ఊర్లుగా మార్చుకోవడం ద్వారా దేశానికి ఎంతో సేవ చేసినవాళ్ళమవుతాము.
2. ఈ పద్ధతిని అనుసరించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చు.
3. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవచ్చు.
4. ప్లాస్టిక్ వల్ల సంభవించే నష్టాలు- భూమిలోనికి నీరు ఇంకకపోవడం, మురుగునీరు కాల్వల ప్రవాహానికి అవరోధాలు ఏర్పడడం, ప్లాస్టిక్ ను తగులబెట్టడం వల్ల వెలువడే ప్రమాదకర కాలుష్యం - మొదలైన ఎన్నో సమస్యలు పరిష్కరించబడతాయి.
5. ఈవిధంగా తయారైన సేంద్రియ ఎరువును ఇంటిలో పెంచుకునే కాయగూరలు, పూలమొక్కలకు ఉపయోగించుకోవచ్చు.



# 'మొక్కల పండుగ' రోజులలో
# కావలసినవి, అందుబాటులో ఉండవలసినవి

1) త్రవ్వడానికి డొజర్ ట్రాక్టర్
2) నీటి ట్యాంకర్
3) సేంద్రియ వెర్మికంపోస్ట్ ఎరువుతో కావలసినన్ని ట్రాక్టర్లు
4) వెర్మికంపోస్ట్ దీర్ఘకాలం పనిచేసేవిధంగా చేసే డి.ఎ.పి./పాలిడాల్/లిండాల్
5) మొక్కలకు ఊతంగా కర్రలు
6) నలుగురు సభ్యుల చొప్పున 10-15 బృందాలు
7) పురికొస (సుతిలి)
8) హాక్సా బ్లేడ్లు
9) కంచెలు





లక్ష్మీనగర్‌లో మొక్కల పండుగను ప్రారంభించిన గౌరవనీయ నీటిపారుదల శాఖామాత్యులు
**శ్రీ టి.హరీష్ రావు గారు**

# ప్రధాన రహదారులపై మేము నాటిన మొక్కల వివరాలు


Alstonia scholaris


Artocarpus


Bauhinia Blakeana


Delonix regia


Garden tabebuia


Magnolia champaca


Mimusops elengi


Pongamia pinnata


Putranjiva roxburghii


Spathodea campanulata


Sterculia


Swietenia mahagoni


Syzigynum cumini


Tabebuia Argentea


Tabebuia avellanedae


Terminalia bellirica

సరియైన సూచనలు చేసిన
హెచ్.ఎమ్.డి.ఎ. ఫీల్డ్ ఆఫీసర్ శ్రీ దయాకరరావు గారికి మరియు కన్నెగంటి జ్యోతిప్రకాశ్ గారికి
హృదయపూర్వక కృతజ్ఞతలు




మొక్కలు నాటక ముందు రహదారి




మొక్కలు నాటిన తరువాత రహదారి





# పాఠశాలల దగ్గర మేము నాటిన మొక్కల వివరాలు


Alstonia scholaris


Artocarpus


Bauhinia Blakeana


Garden tabebuia


Grevillea robusta


Psidium guajava


Punica granatum


Spathodea campanulata


Syzigynum cumini


Tabebuia Argentea


Tabebuia Avellanedae


Terminalia belliric








మొక్కలు నాటక ముందు పాఠశాల











మొక్కలు నాటిన తరువాత
పాఠశాల



పాఠశాలలో మొక్కల పెంపకం బాధ్యత తీసుకున్న అధ్యాపకులు శ్రీ జమ్ముల సురేష్ రెడ్డి గారికి కృతజ్ఞతలు

# ఆలయాల దగ్గర నాటవలసిన పవిత్ర వృక్షాలు

## మర్రి చెట్టు



పురాతనంగా పూజలు అందుకుంటున్న చెట్టు మర్రి. భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో దీన్ని త్రిమూర్తుల వృక్షంగా కొలుస్తారు. సంతానాన్ని, సంపదను మర్రిచెట్టు పూజ అందజేస్తుందని హైందవ విశ్వాసం.

## మామిడి చెట్టు



ప్రేమకు, సంపదకు, సంతానాభివృద్ధికి ప్రతీక మామిడి. జీవితంలో ముఖ్యమైన ఆ మూడింటిని అందించే మొక్కగా మామిడిని పూజిస్తారు. మామిడాకుల పాత్ర లేకుండా ఏ శుభకార్యం జరుగదు. మంగళతోరణాలు కట్టేందుకు వాడేది మామిడి ఆకులనే. పూజకు ముందుంచే పూర్ణకుంభంలో అమర్చేది మామిడి ఆకులనే.

## అరటి



భారతదేశమంతటా పూజలందుకునే మొక్కలలో అరటి ఒకటి. అన్ని శుభకార్యాలలో అరటికి పాత్ర ఉంటుంది. పూజామండపానికి అరటి పిలకలను కడతారు. దేవుడికి నివేదన చేసేది అరటిపండ్లనే. అరటి సంపదకు, సంతానానికి ప్రతీక. అందుకే అరటి పిలకలను గుమ్మాలకు ఇరువైపుల కడతారు. పెళ్ళి పందిళ్ళకు కడతారు.

## రావి చెట్టు



భారతీయులందరికీ చిరపరిచితమైన చెట్టు రావి. రావి చెట్టు లేని గ్రామం ఉండదు. ఇది హిందువులకు, బౌద్ధులకు పూజనీయమైనది. మన దేశ గాథలలో మర్రి చెట్టును పురుషుడిగా, రావిచెట్టు అతడి స్త్రీగా భావించి పూజలు చేస్తారు. రావి చెట్టు దేవాలయాల సమీపంలో, పుణ్యస్థలాల వద్ద అధికంగా పెరగడంతో దీని పట్ల పవిత్రభావం పెరిగింది. శనివారంనాడు రావిచెట్టులో లక్ష్మీదేవి ఉంటుందనేది నమ్మకం. రావి చివర తోకవలె కొనతేలి వుండి ఆకులు గాలి వీచినపుడు గలగలమంటూ కదులుతాయి. అందుకే ఈ చెట్టును చలదళము అంటారు. అలసిపోయినవారు రావిచెట్టు క్రింద విశ్రమిస్తే ఆ ఆకుల కదలిక జోలపాటలా వుండి త్వరగా నిద్రపడుతుంది. రావి దీర్ఘకాలం నివసించే చెట్టు. క్రీ.పూ. మూడవ శతాబ్దంలో బౌద్ధభిక్షువులు భారతదేశం నుండి శ్రీలంకకు తీసుకువెళ్ళి నాటిన బౌధివృక్షం గత శతాబ్దంలో కూడా బ్రతికి వుంది. దాని వయసు 2000 సంవత్సరాల పైచిలుకుగా నిర్ధారించారు.

## వేప చెట్టు



అత్యుత్తమ ఔషధగుణాలున్న చెట్లలో వేప ఒకటి. ఆ విషయం అనాదికాలంలోనే భారతీయులు గుర్తించి దాన్ని పవిత్రవృక్షంగా పూజించడం మొదలుపెట్టారు. గరుత్మంతుడు అమృతభాండం తీసుకువెళుతుండగా కొన్ని చుక్కలు చింది భూలోకంలోని వేప మీద పడగా అది శక్తివంతమైన, మానవులకు మేలు చేసే వృక్షంగా మారిందనేది పురాణగాథ. దేవతల వైద్యుడు ధన్వంతరి ప్రతిరూపమే వేపచెట్టు అంటారు. భూలోకంలో వేపచెట్టు నాటి పోషించినవారికి స్వర్గలోకం ప్రాప్తిస్తుందనే నమ్మకముంది.

## తులసి మొక్క



భారతీయులు అత్యంత పవిత్రంగా భావించే మొక్క తులసి. ప్రతిరోజూ పూజలందుకునే మొక్క, ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఉండేది తులసికోట. సర్వపాపాలను పారద్రోలే శక్తివంతమైనది తులసి. తులసిమొక్క నుండి వీచే గాలులు ఎంతో పవిత్రం కాబట్టి పెరటిలో, ఎదురుగా తులసికోట పెడతారు. విష్ణుమూర్తికి ప్రీతిపాత్రమైనవి తులసి ఆకులు. తులసి దేవతా మొక్క, దేవతే ఆ రూపంలో మానవాళికి మేలు చేసేందుకు పంపబడింది. మిగిలిన చెట్లు దేవతలకు ప్రతిరూపాలు. కాని తులసి దేవత.









## పూలమొక్కలు

ముత్తైద (ముదురు ఎరుపు, పసుపు, తెలుపు)
గన్నేరు (ముదురు ఎరుపు, పసుపు, తెలుపు)
గులాబి ( తెలుపు, ఎరుపు)
'షో' పూవులు
రాఖి పువ్వు తీగ
ముద్దమందారం
తమలపాకు
విష్ణుకంచ
శివకంచ
పౌడర్ పఫ్
నైట్ క్వీన్
సంపంగి
పారిజాతం / తామర (తెలుపు, ముదురు ఎరుపు, పసుపు, నీలం)
దానిమ్మ పువ్వు
నూరు వరహాలు (తెలుపు, ఎరుపు)

# లక్ష్మీనగర్ రామాలయం పరిధిలో నాటిన చెట్లు

## చెట్లు

ఉసిరి (పెద్దది)
మారేడు
జమ్మి
కదంబం
నాగమల్లి తీగ
సెంట్ మల్లె తీగ
స్వర్ణ గన్నేరు

ఆలయం పరిసరాలలో మొక్కల పెంపకం బాధ్యత తీసుకున్న శ్రీమతి రావూరి రాజ్యలక్ష్మి గారికి కృతజ్ఞతలు

# మొక్కలపండుగ
# జరుపుకునే విధానం

- మొక్కలు నాటడం యొక్క ప్రాధాన్యతను గుర్తించేలా గ్రామప్రజలను చైతన్యవంతులను చేయాలి.
- తరువాత ఇంటింటికీ తిరిగి వారి వారి అభిరుచికి తగ్గ మొక్కల వివరాలను సేకరించాలి.
- వారికి ఏయే మొక్కలను ఎలా నాటాలో వివరించాలి.
- ఈ విషయంలో ఎక్కువ ఆసక్తిని కనబరచినవారందరితో 'హరితహారం కమిటీ'ని ఏర్పాటు చేయాలి.
- మొక్కలు నాటడం, వాటి నిర్వహణ, అందుకు అయ్యే ఖర్చు - మొదలైన విషయాలను గురించి కమిటీ సభ్యులతో కూలంకషంగా చర్చించాలి.
- నర్సరీవారిని సంప్రదించాలి. ఎక్కువకాలం బ్రతికేవి, ఎక్కువ ప్రయోజనకరమైనవి అయిన మొక్కల విషయమై వారితో చర్చించాలి.
- ఎక్కువ వయస్సు, ఎక్కువ ఎత్తు, ఎక్కువ కొమ్మలొచ్చే చెట్లు నర్సరీనుంచి తెచ్చుకోవాలి. ఇవి త్వరగా నిలదొక్కుకుంటాయి.
- నాటడానికి ముందే ఊరంతటిలోను మొక్కలను నాటవలసిన ప్రదేశాలను గుర్తించి, నిర్ధారించుకోవాలి.
- ఆయా ప్రదేశాల్లో యంత్రాల ద్వారా గాని లేదా 'పనికి ఆహారపథకం' శ్రామికుల ద్వారా గాని 2X2 కొలతలతో గుంతలు తవ్వించి సిద్ధం చేసుకోవాలి.
- మొక్కలు నాటడానికై మనం చేసే స్థానాల ఎంపిక ఎవ్వరికీ ఇబ్బంది కలిగించనిదై ఉండేటట్లు జాగ్రత్త వహించాలి.
- నీటి సరఫరా, మురుగునీటి కాలువలు, ఇంటిలోకి, ఇంటినుండి బైటికి వెళ్ళే దారులు, విద్యుత్తు, టెలిఫోన్, ఇంటర్నెట్, కేబుల్ తీగలు, భావి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొక్కలు నాటే స్థానాలను నిర్ణయించాలి.
- మొక్కలు నాటే కార్యక్రమం జరిగే తేదీ, సమయాల వివరాలను గ్రామస్థులందరికీ ఎస్.ఎమ్.ఎస్. లేదా ఇతర పద్ధతుల ద్వారా తెలియజేసి ఆ కార్యక్రమంలో గ్రామస్థులందరూ ఉత్సాహంతో పాల్గొనేలా చూడాలి.
- నర్సరీ నుంచి నాటే ప్రదేశానికి మొక్కలను రవాణా చేసే బాధ్యతను కొందరు కమిటీ సభ్యులకు అప్పగించాలి.
- మొక్కల పండుగ రోజుల్లో నారుమొక్కలతోపాటు ఇంతకు ముందు తెలియజేసిన పరికరాలను, వసతులను సిద్ధంగా ఉంచుకోవాలి.
- చెట్లు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన రంగవల్లులతో ఊరంతా అలంకరించాలి.
- గ్రామస్థులంతా కలిసి ఉల్లాసంగా, ఉత్సాహంగా, వేడుకగా మొక్కలపండుగను జరుపుకోవాలి.
- ముందుగా కొనుగోలు చేసిన ఇ-రిక్షాతో మొక్కలన్నింటికీ ప్రతిరోజు నీరు పట్టే బాధ్యతను డ్రైవర్‌కు అప్పజెప్పాలి.
- తమ తమ ఇళ్ళ ప్రాంగణంలో నాటుకున్న మొక్కల పోషణబాధ్యతను ఆయా ఇళ్ళలోనివారే తీసుకోవాలి.
- కమిటీ సభ్యులు గ్రామంలోని వేరు వేరు ప్రాంతాలవారీ బాధ్యతను తీసుకుని ప్రతి నాలుగు రోజులకు ఒకసారి తమ ప్రాంతంలో నాటిన చెట్ల పెంపకాన్ని గమనించాలి.
- 'హరితహారం కమిటీ' సభ్యులు ప్రతి ఒక్కరూ కొన్ని కొన్ని మొక్కలను దత్తతు తీసుకోవాలి.
- ప్రతి సంవత్సరం మొక్కల పుట్టినరోజు వేడుకలను 'మొక్కల పండుగ' సమయంలో అంటే జూలై మొదటివారంలో జరుపుకోవాలి.
- ఈవిధంగా చేస్తే ప్రతి గ్రామం ఒక విహారస్థలంగా మారుతుందనడంలో అతిశయోక్తి లేదు.

## లక్ష్మీనగర్ లో మొక్కలపండుగ నాటి దృశ్యాలు




















# పర్యావరణ ప్రతిజ్ఞ

నేను....

- ప్రాణకోటికి జీవనాధారమైన ప్రాణవాయువునిచ్చే పచ్చని చెట్లను నాటి పెంచుతాను.
- వర్షాలను కురిపించే వనాలను పెంచడానికి అందరిలోను చైతన్యం కలిగిస్తాను.
- మనం తినే ప్రతి ఆహారం, మనం వాడే ప్రతి ఔషధం చెట్లనుంచే లభిస్తుందనే అక్షరసత్యాన్ని అందరికి గుర్తు చేస్తాను.
- ఎండ నుండి, వాన నుండి మనల్ని కాపాడే - మనం నివసించే ఇల్లు - చెట్టు లేకుండా నిర్మించబడలేదనే వాస్తవాన్ని అందరికీ తెలియజేస్తాను.
- మనిషికి ఊయల నుండి మృతదేహాన్ని దహనం చేసే వరకు తోడుగా నిలిచే చెట్లను పెంచాలని ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి రగిలిస్తాను.
- చెట్లను పెంచుతూ, కాపాడుతూ నాతోపాటు ప్రతి ఒక్కరు మొక్కలు పెంచే బాధ్యతను తీసుకునేలా నేను ప్రచారం చేస్తాను.
- ప్రతి నిముషం పర్యావరణస్పృహను కలిగి ఉంటాను.

**నేటి మొక్కలే రేపటి వృక్షాలు**

**చెట్లను నాటుదాం, ప్రకృతిని రక్షిద్దాం, భవిష్యత్తును కాపాడుదాం.**

**అమ్మ ప్రేమిస్తుంది, చెట్టు నీడనిస్తుంది.**

కేవలం మొక్కలను నాటడంతో మన బాధ్యత తీరిపోదు!
నిజానికి అప్పుడే మన బాధ్యత మొదలవుతుంది!
మనం నాటిన మొక్క మన కళ్ళముందే క్రమక్రమంగా పూలు, పండ్లను అందిస్తూ
ఎదగడంలో మనకొచ్చే ఆనందాన్ని వేడుకగా జరుపుకోవడానికి
ప్రతి సంవత్సరం ఆ మొక్కకు, నాటిన రోజున పుట్టినరోజును జరుపుకుందాం!





పుట్టినరోజు మరియు ఇతర వేడుకలకు విచ్చేసిన అతిథులకు మొక్కలను బహుమానంగా ఇవ్వడం ఒక మంచి అలవాటు. పెండ్యాల సోహన్ చిరంజీవి తన పుట్టినరోజు సందర్భంగా మొక్కలను అందజేస్తున్న దృశ్యం





# నాటిన మొక్కలను

# ఎలా పెంచి, పోషించి, సంరక్షించుకోవాలి?

- నాటిన క్రొత్తలో చెట్టు వేరు ప్రాణం పోసుకునే దాకా చాలా జాగ్రత్తగా వాటికి రెండుపూటలా నీరు పోయాలి.
- ఇందుకుగాను నీళ్ళ ట్యాంకరుతో కూడిన ఇ-రిక్షా ను ఉపయోగించుకోవాలి.
- నాటిన చెట్లని పశువుల నుంచి రక్షించుటకు చక్కటి కంచెను ఏర్పరచుకోవాలి.
- వాటికి అప్పుడప్పుడు ముందు పేజీలలో చెప్పుకున్న వర్మి కంపోస్ట్ వేస్తూ ఉండాలి.
- చెట్లు కరెంటు తీగలకు తగులకుండా వాటిని ట్రిమ్మింగ్ చేస్తూ ఉండాలి. అలా చేయడం వలన చెట్లు నిలువుగా కాకుండ ప్రక్కలకు, మంచి ఆకారంలో పెరుగుతాయి.
- కొన్ని మొక్కలకు ఎక్కువగా నీరు అవసరముండదు. కొన్నింటికి ఎక్కువ నీరు అవసరమవుతుంది. కనుక ఆ అవసరాన్ని బట్టి నీటిని అందించాలి.

వాటర్ ట్యాంక్ కి ఆర్థిక సహకారం అందించిన శ్రీ గోగినేని రంగారావు గారికి, దానిని ఊరికి తీసుకువచ్చిన కె. వాసు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.



ప్రస్తుతం ఈ చిత్రంలోని ఇ-రిక్షా ను కొనుగోలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.





# తెలంగాణ రాష్ట్రీయ వృక్షం: జమ్మి చెట్టు
# రాష్ట్రీయ పుష్పం: తంగేడు పువ్వు



## జమ్మిచెట్టు:

పాండవులు అజ్ఞాతవాసానికి ముందు తమ ఆయుధాలను జమ్మిచెట్టుపైన దాచి ఉంచారు. జమ్మిచెట్టును పూజించి అనంతరం అపార కౌరవసేనను వారు జయించగలిగారు. నేడు మన తెలంగాణ రాష్ట్రానికి ఈ జమ్మిచెట్టు ఆశీస్సులు ఎంతో అవసరం.



## తంగేడు పువ్వు:

బతుకమ్మ పండుగలో ఇంటింటా మహిళలు అలంకరణకు ప్రధానంగా ఉపయోగించే పువ్వు తంగేడు పువ్వు.

రాష్ట్రీయపుష్పంగా తంగేడుపువ్వును ఎంపిక చేయడం అత్యంత సముచితం.



# వార్తాకథనాలు

## పక్కా ప్రణాళికతో హరితహారం: ఆర్డీవో

### పచ్చదనంలో ఆదర్శంగా నిలుద్దాం

లక్ష్మీనగర్ (పాపన్నపేట): ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారం పథకంలో గ్రామస్థులందరూ భాగస్వాములు కావాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, లక్ష్మీనగర్ సర్పంచి బావా బాపారావు కోరారు. లక్ష్మీనగర్ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం హరితహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పచ్చదనంతో లక్ష్మీనగర్ గ్రామాన్ని జిల్లాలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులందరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందజేసే మొక్కలతో పాటు సమాఖ్య అందించే వాటిని సైతం ఇంటి ఆవరణల్లో నాటాలని కోరారు. గ్రామంలో హరితాహారం కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యదర్శి రాజ్యలక్ష్మి, సమాఖ్య బాధ్యులు పెండ్యాల ప్రసాద్, జ్యోతిప్రకాష్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం అందరి బాధ్యత

లక్ష్మీనగర్ (పాపన్నపేట): మొక్కలు నాటి భావితరాలకు భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బావా బాపారావు కోరారు. మండల పరిధిలోని లక్ష్మీనగర్‌లో శనివారం గ్రామ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హరిత లక్ష్మీనగర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాపారావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని, అప్పుడే భావితరాలకు భవిష్యత్తును అందించిన వారమవుతామన్నారు. అనంతరం పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. వైస్ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు బాలాగౌడ్, రాము తదితరులు ఉన్నారు.

**పండగ వాతావరణంలో**

సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీనగర్‌లో చేపట్టిన హరితహారం కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగింది. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో మహావృక్షం ముగ్గు వేసి వివిధ రంగులు అద్దారు. మహిళలు, చిన్నారులు ముగ్గులో నిల్చొని మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. మహిళలు బృందాలుగా విడిపోయి 30 మొక్కల చొప్పున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సమాఖ్య బాధ్యులు ప్రసాద్, ఏడుకొండలు, రాము, అనురాధ, ప్రసాద్‌రావు, వెంకటేశ్వర్లు మాట్లాడారు. రూ.50 వేలు వెచ్చించి 400 రకాల మొక్కలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. వాటిని గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన, పంచాయతీ, అలాగే పాఠశాల ఆవరణలో నాటనున్నట్లు చెప్పారు. గ్రామాన్ని పచ్చదనంగా మార్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. టీవీసీ అధికార ప్రతినిధి శేఖర్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని సమాఖ్య ఆధ్వర్యంలో వివిధ సామాజిక కార్యక్రమాలు చేపట్టడంపై అభినందించారు. మంజీర పాల సమాఖ్య, నీటి శుద్ధి కేంద్రం నిర్వహణ కమిటీ, అలాగే కమిటీ బాధ్యులు ఉన్నారు.



మొక్క నాటుతున్న బాపారావు



ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు


## లక్ష్మీనగర్‌లో హరితహారం కమిటీ

పాపన్నపేట: మండలంలోని లక్ష్మీనగర్‌లో శనివారం హరితహారంపై కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షునిగా స్థానిక సర్పంచ్ బాపురావు, కార్యదర్శిగా రాజ్యలక్ష్మి ఎన్నికయ్యారు. జ్యోతిప్రకాష్‌తోపాటు మరో తొమ్మిది మంది సభ్యులను ఎన్నుకున్నట్లు లక్ష్మీనగర్ డెవలప్‌మెంట్ అథారిటీ కన్వీనర్ పెండ్యాల ప్రసాద్‌రావు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి మొక్కలు నాటుతామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మొక్కలే కాకుండా పూలు, పండ్ల మొక్కలను లక్ష్మీనగర్ అభివృద్ధి కమిటీ ద్వారా కొనుగోలు చేసి ఇంటింటికి పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా శనివారం పలు మొక్కలను నాటారు.

వ్యవసాయయోగ్యమైన భూభాగం తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో తక్కువ స్థలంలో పెంచుకోగలిగిన

# బహుళ అంతస్తుల నిలువెత్తు తోటలు

హైడ్రోపోనిక్స్, ఏరోపోనిక్స్, ఆక్వాఫామింగ్ పద్ధతుల్లో నిలువెత్తు తోటల్ని పెంచవచ్చు అంటున్నారు నిపుణులు. సింగపూర్, అమెరికా వంటి దేశాల్లో ఈ నిలువెత్తు తోటల్ని ఇప్పటికే ప్రయోగాత్మకంగా మొదలుపెట్టారు. ఫెయిర్ ప్రైస్ సూపర్ మార్కెట్ 'సింగపూర్ వర్టికల్ ఫామ్' పేరుతో ప్రారంభించిన నిలువెత్తు తోటల నుంచి రోజుకి అరటన్నుకు పైగా కూరగాయలను ఉత్పత్తి చేస్తున్నారట. స్కైగ్రీన్ ఫామ్స్ రూపకల్పన చేసిన ఈ తోటల కోసం 30 అడుగుల ఎత్తున్న 120 అల్యూమినియం టవర్లను నిర్మించారు.



జనాభాకు తగిన నిష్పత్తిలో భూమి లేని భారతదేశానికి కూడా నిట్టనిలువు తోటలే మేలు అన్నది వ్యవసాయ నిపుణుల అభిప్రాయం. కేరళలో 'గ్రీన్ చిప్ అగ్రికల్చరల్ సిస్టమ్స్ ఇప్పటికే వర్టికల్ ఫామ్స్ కోసం కొన్ని రకాల ట్రెల్లీలను రూపొందించి కూరగాయలను పండించడం ప్రారంభించింది. అందులో భాగంగానే మట్టి లేకుండా హైడ్రోప్రోనిక్స్ పద్ధతిలో ఆయా మొక్కలను పెంచుతోంది.

ఈ స్టాండులు లేదా ట్రెల్లీలను బాల్కనీలు, టెర్రస్‌ల మీద అమర్చడం ద్వారా 40 నుంచి 100 రకాల కూరగాయల మొక్కల్ని పెంచుకోవచ్చు. వీటిలో ప్రాథమిక నమూనాల కోసం 2 నుంచి 40 వేల రూపాయల దాకా ఖర్చవుతుందని అంచనా. ఇందుకోసం 'గ్రీన్ చిప్' కంపెనీ పిసోనియా గ్రాండిస్ రకానికి చెందిన పాలకూర విత్తనాలను కూడా సరఫరా చేస్తుంది.

ఒక చెట్టు ఒక రకం పండ్లనే కాక రకరకాల పండ్లనిస్తే...? అదే


# ఫ్రూట్ సలాడ్ చెట్టు




ఒకే చెట్టుకు కావలసిన పండ్లన్నీ కాస్తే ఇక అంతకంటే కావలసినదేముంటుంది? ఒకే చెట్టుకు ఆరు రకాల పండ్లు కాయడం ఈ ఫ్రూట్‌సలాడ్ చెట్టు ప్రత్యేకత. ఇందులో సిట్రస్ ఫ్రూట్ (నిమ్మ, బత్తాయి, దబ్బ, కమలా, పంపరపనస, గ్రేప్ ఫ్రూట్ రకాలు), స్టోన్ ఫ్రూట్ (పీచ్, నెక్టేరియన్స్, ప్లమ్, అప్రికాట్స్, పీచ్ కాట్స్), మల్టీ యాపిల్స్ (ఆకుపచ్చ, ఎరుపు, గులాబీ, ఏషియన్ ఆపిల్స్) - ఇలా రకరకాల పండ్లను పండించవచ్చు. అంటుకట్టడం ద్వారా తయారుచేయబడే ఈ మొక్కలను ఒకే వృక్షజాతి నుంచి ఎన్నుకుంటారు. అలా ఆరు రకాలనూ కలిపి ఒకే మొక్కగా తయారు చేశారు. అయితే ఇవన్నీ ఒకేసారి కాపుకు రావు. సాధారణంగా ఏ పండ్లు ఏ కాలంలో పండుతాయో ఈ చెట్టుకూ అలాగే కాస్తాయి.

ఈ పుస్తకం ఇచ్చిన స్ఫూర్తితో
ఇప్పటివరకు చెట్లు నాటని వారు
ఒక్క చెట్టయినా నాటితే
మా ఆశయం నెరవేరినట్లే.

- లక్ష్మీనగర్




మంచి విత్తనం మహావృక్షంగా ఎదిగినట్లు
మనం చేసే చిన్న మంచిపనైనా
ఎందరికో ఉపయోగపడుతుంది.





# లక్ష్మీనగర్ గ్రామం

## ప్రాజెక్ట్స్ రిపోర్ట్

పాపన్నపేట మండలం, మెదక్ జిల్లా - 502125, తెలంగాణ

www.ourlaxminagar.org

ఈ పుస్తకంలో
లక్ష్మీనగర్‌లో ఆదర్శ గ్రామం
దిశగా ప్రస్తుతం జరుగుతున్న
ప్రాజెక్టు పనులకు సహకరించ వలసిందిగా
మనవి చేయడమైనది...



# లక్ష్మీనగర్ ప్రగతి సెంటర్

## ప్రాజెక్టు వివరాలు:

- లక్ష్మీ నగర్ ప్రగతి సెంటర్ నిర్మాణం మరియు నిర్వహణ

## సమస్య:

**ఈ గ్రామంలో క్రింది పనులను చేయడానికి ఎలాంటి సాధారణ వేదిక లేదు**

- గ్రామ సభ నిర్వహించడం
- స్వయం ఉపాధి, యోగ తరగతులు మరియు వ్యవసాయ సంబంధిత కార్యక్రమాల నిర్వహణ మరియు నైపుణ్యాల పెంపొందించడానికి తరగతులు ఏర్పాటు చేయడం.
- యోగ / ఆరోగ్య కేంద్రం.
- డాక్రా సంఘాల (21) సమావేశాలు నిర్వహించడం.
- షటిల్ కోర్టులు
- మహిళ మండలి హాల్.
- పండుగ సందర్భంగా క్రీడల నిర్వహించడం.
- రక్తదాన మరియు మెడికల్ శిబిరాలు నిర్వహించడం.
- పర్యావరణ పరిశుభ్రత మరియు వ్యక్తిగత ఎదుగుదలపై తగిన విధంగా ప్రజలను చైతన్య పరచాలి. దాని కొరకు వివిధ రకాల డాక్యుమెంటరీలను ప్రదర్శించడానికై ఒక హాల్.
- ఫంక్షన్ హాల్.

## పరిష్కారం

లక్ష్మీ నగర్ గ్రామంలో పైన పేర్కొన్న కార్యక్రమాలను నిర్వహించడం కొరకు ఒక ప్రత్యేకమైన ప్రదేశంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ఒక కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలి. ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారిని, వారి ఆలోచనా విధానాన్ని మార్చే విధంగా కమ్యూనిటీ హాల్ చాలా ఉపయోగపడుతుంది.

## ప్రయోజనాలు:

సామాజిక, ఆర్థిక, ఐక్యత, భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక మరియు వినోద పరంగా అభివృద్ధిని ఈ ఉమ్మడి వేదిక ద్వారా సాధించవచ్చు.

## ప్రస్తుత స్థితి:


నాలుగో దశ పనులు జరుగుతున్నాయి.

## భావి అవసరాలు:

30 లక్షల వరకు నిధులు అవసరం స్వచ్ఛంద ప్రభుత్వ సంస్థల నుండి ఎం.పీ, ఎమ్మెల్యే, జెడ్పిటిసి... నిధుల నుండి కేటాయింపులకు ప్రయత్నించాలి

# లక్ష్మీనగర్ ప్రగతి సెంటర్‌లో ఇంకా పూర్తి కావాల్సిన పనులు

1. లక్ష్మీనగర్ ప్రగతి భవన్‌లో ముందు గోడలు నిర్మించాలి, ఆ తర్వాత వాటికి ప్లాస్టరింగ్, పెయింటింగ్ పనులు చేయాలి.
2. ఫ్లోరింగ్ పనులు.
3. స్టేజ్ ఎక్స్టెన్షన్ మరియు స్టేజ్ ఆధునీకరణ.
4. విద్యుత్తు కనెక్షన్.
5. టాయిలెట్ల నిర్మాణం: మూడు మహిళల, మూడు పురుషుల మరుగుదొడ్లను నిర్మించాలి.
6. నీటి ట్యాంకు.
7. పార్క్‌లో ఉన్న మొక్కల కోసం డ్రిప్ ఇరిగేషన్ పనులు.
8. యువత కోసం ప్రత్యేకంగా క్రీడా కేంద్రం. (షటిల్ కోర్టులు)
9. స్టోర్ రూమ్, కిచెన్ రూమ్ నిర్మాణం.






# సీసీటీవీ కెమెరాల వ్యవస్థాపన



## ప్రాజెక్టు వివరాలు:

లక్ష్మీనగర్ లో సీసీటీవీ కెమెరాల వ్యవస్థాపన

## సమస్య:

లక్ష్మీనగర్ గ్రామంలో ఇటీవల జరుగుతున్న దొంగతనాలు

## పరిష్కారం:

భద్రతా సమస్యలను పరిష్కరించే ప్రయత్నంలో, గ్రామస్తుల ప్రయోజనం కోసం సురక్షితమైన వాతావరణాన్ని అభివృద్ధి చేయడం ద్వారా, మా గ్రామంలో సిసి టివి కెమెరాలను వ్యవస్థాపించడంలో మాకు సహాయపడటం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడానికి మాకు సహాయం చేయాలని మేము మిమ్మల్ని హృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాము. లక్ష్మీనగర్ గ్రామంలో ఇటీవల జరిగిన దొంగతనాల దృష్ట్యా, గ్రామంలోని అన్ని ముఖ్యమైన ఎంట్రీ మరియు ఎగ్జిట్ పాయింట్లను కలుపుతూ గ్రామంలోని ప్రతి సందు మరియు మూలలో ప్రభుత్వం సిఫారసు చేసిన విధంగా సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు నిర్ణయించడమైనది.

## ప్రయోజనాలు:

నివాసితుల మరియు ఆస్తి యొక్క భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి మరియు నేర ప్రవర్తనను గుర్తించడానికి మరియు నిరోధించడానికి సిసిటివి లక్ష్మీనగర్ గ్రామం అంతటా ఉపయోగించబడుతుంది. సేకరించిన ఏదైనా ఫుటేజ్ ఈ ప్రయోజనం కోసం మాత్రమే ఉపయోగించబడుతుంది. సరైన సిసిటివి వ్యవస్థ దొంగతనం, విధ్వంసం మరియు చొరబాటుదారులను తగ్గిస్తుందని మేము నమ్ముతున్నాము .

## ప్రస్తుత స్థితి:

చందాలు వసూలు చేయడం, ప్రాజెక్టు సర్వే, కొటేషన్స్ సేకరించడం జరుగుతుంది.

## భావి అవసరాలు:

సీసీ టీవీ కెమెరాలు వ్యవస్థాపన మరియు పటిష్టమైన నిర్వహణ







గ్రామస్తులు




ప్రభుత్వం (Govt)

# మోడల్ గ్రామ అభివృద్ధికి నాలుగు స్తంభాలు






ప్రభుత్వేతర
సంస్థలు (NGO's)




కార్పొరేట్
సామాజిక బాధ్యత (CSR)

# గ్రామ అభివృద్ధిలో ప్రభుత్వ నిధులు ప్రభుత్వ పథకాలు మరియు శాఖలు

| నిధుల సేకరణ 4 విధాలుగా చేయవచ్చు | |
|---|---|
| సాధారణ ప్రజానీకం | సిఎస్ఆర్: ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు |
| ఎన్జీఓలు | ప్రభుత్వం |

## ప్రభుత్వ నిధులు

### రాష్ట్రం

- సిఎం: ఎస్‌డిఎఫ్: ప్రత్యేక అభివృద్ధి నిధులు
- ఎమ్మెల్యే నిధులు: ఎఎస్‌డిఎఫ్: అసెంబ్లీ రాజ్యాంగ అభివృద్ధి నిధులు
- MLC (స్థానిక సంస్థలు / గ్రాడ్యుయేట్లు / గవర్నర్ కోటా) నిధులు
- కలెక్టర్ నిధులు
- జిల్లా పరిషత్ ఫండ్స్ (ఇది క్రమానుగతంగా సవరించబడుతుంది. కొన్నిసార్లు అవి 50:50 సహకారం కోసం కూడా వెళ్తాయి. కొన్నిసార్లు ఈ పథకం కూడా ఆపివేయబడవచ్చు. తాజా సమాచారం కోసం ZPTC ని సంప్రదించండి)
- MPTC నిధులు

### కేంద్రం

- MP నిధులు: MPLADS
- లోక్‌సభ, రాజ్యసభ MP's

## ప్రభుత్వ పథకాలు

### కేంద్ర పథకాలు

- కొన్ని ముఖ్యమైన కేంద్ర ప్రాయోజిత పథకాలు (CSS), NRLM, NHM, SSA, NREGA, BRGF (ఇపుడు రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మరియు సెంట్రల్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కి అధికారం ఇవ్వబడింది), **RKVY** మరియు మిడ్-డే భోజనం పథకం.

**రుర్బన్** https://rurban.gov.in/

## రాష్ట్ర పథకాలు

- తెలంగాణ పల్లె ప్రగతి పథకం
- మనఊరు మనప్రణాళిక పథకం
- తెలంగాణ గ్రామజ్యోతి పథకం
- రైతుబంధు పథకం
- రైతు భీమా పథకం
- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం
- చట్టబద్ధంగా అనుమతిస్తే గ్రామ పంచాయతీలు కూడా రుణాలు సేకరించవచ్చు, రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టాల ప్రకారం.
- స్త్రీ నిధి మరియు స్వయం సహాయక బృందాల (స్వయం సహాయక సంఘాలు) కింద రుణాలు. స్వయం సహాయక బృందాలు, వివిధ రాష్ట్ర మరియు సెంట్రల్ పథకల కింద సబ్సిడీ రుణాలకు అర్హులు.
- పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆధ్వర్యంలో నిధులు, పంచాయతీ రాజ్ సంస్థలు / చట్టం ప్రకారం

# ప్రభుత్వ శాఖలు

| రాష్ట్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి విభాగాలు | కేంద్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి విభాగాలు |
|---|---|
| పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ ఉపాధి.<br>https://epanchayat.telangana.gov.in/cs<br>తెలంగాణ స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్<br>https://tsird.gov.in/ | పంచాయతీ మంత్రిత్వ శాఖ<br>https://www.panchayat.gov.in/<br>గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ<br>http://rural.nic.in/ |

- కలెక్టరేట్ కార్యాలయం.
- జిల్లా కలెక్టర్ నిర్వహించే 50 + విభాగాలలో, 20 + విభాగాలు గ్రామీణాభివృద్ధికి అంకితం చేయబడినవి.
- **NABARD:** నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్.
- **NIRD:** జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ.
- **Agricultural University:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, రాజేంద్ర నగర్, హైదరాబాద్, ఇండియా.
- **ICRISAT:** ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ సెమీ-ఆరిడ్ ట్రాపిక్స్
- **Indian Institute of Rice Research:** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్

**ప్రభుత్వ పథకాలు, శాఖలు, NGO's, కార్పొరేట్‌ల సహకారంతో ప్రతి గ్రామము ఒక మోడల్ గ్రామము కావాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.**


Villagers
सत्यमेव जयते
Government (Govt)
THE
FOUR PILLARS
OF MODEL
VILLAGE
DEVELOPMENT
NGO's
CSR
CORPORATE
SOCIAL
RESPONSIBILITY
Corporate Social
Responsibility
Non-Governmental
Organisations (NGOs)
Corporate Social
Responsibility (CSR)
www.ourlaxminagar.org


LAXMINAGAR VILLAGE
"20" PROJECTS UNDERTAKEN IN THE IDEAL VILLAGE JOURNEY
Pappanapet Mandalam, Medak District, Telangana-502125
1 Drinking Water Treatment Plant
2 CCTV Cameras Installations
3 Digital Village
4 Organic Farming
5 Graveyard Construction
6 Solar Street Lights
7 Temple Renovation
8 Green Village : Haritha Haram
9 Trouble Shooting Water Problem in Fields
10 Bore well Recharge units in Fields
11 Farmers Club Formation
12 Plastic Ban
13 Women's Milk Society
14 Individual Sanitary Latrine (ISL)
15 Cement Roads
16 Liquid Waste Management (Soak Pits)
17 Solid Waste Management Yard
18 Web Site : www.ourlaxminagar.org
LAXMINAGAR WELFARE SOCIETY
UNITY IS STRENGTH
19 Ban on Liquor Selling
20 Laxminagar Pragathi Centre
స్వాగతం
లక్ష్మీనగర్
WEL-COME
TO
LAXMI NAGAR
www.ourlaxminagar.org
Happiness and unity are the great strength of being together
It is our "Duty" to work for the family.
It is our *"Dharma (Righteous Path)"* to work for the country and society.

# లక్ష్మీనగర్...ఆదర్శ గ్రామం ప్రయాణంలో
# చేపట్టిన "20" ప్రాజెక్ట్స్

పాపన్న పేట మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ -502125




కుటుంబం కోసం పనిచేయడం మన "కర్తవ్యం"
దేశం కోసం, సమాజం కోసం పనిచేయడం మన "ధర్మం"

**కలిసి ఉంటె కలదు సుఖం..ఐకమత్యమే మహా బలం...**


రచన & డిజైన్
**Pendyala Prasad**
+91 9908226169
happypendyalaprasad@gmail.com